ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74083
Office — 72244

A. P.
ఉదయం **

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాలు

	పేపరు ద్వారా రు.	బోర్డు ద్వారా రు.	పేపరూ బోర్డూ ద్వారా రు.
సంవత్సరానికి	30.60 —	30.00 —	36.00
అర్ధ సంవత్సరానికి	15.30 —	16.00 —	20.00
మూడు నెలలకు	7.65 —	8.50 —	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

డిస్‌ప్లే 99 అం॥ వరకు కాలం అం॥కు 4.00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు " 3.00
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు " 6.00
కంపెనీ అడ్వర్టైస్‌మెంట్లు " 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్,
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
వివరాలకు

111216

సంపుటి 5 : సంచిక 302 ★ సికిందరాబాద్ 4-8-1965 బుధవారం ★ 4 పేజీలు : 7 పైసలు

పరీక్షలకుముందే ప్రశ్నపత్రాల అమ్మకం

వియత్నామ్‌లో శాంతి సాధనకు యత్నాలు

హనోయ్‌లో చర్చలు జరిపివచ్చిన ఘనా ప్రతినిధి ప్రకటన

లండన్, ఆగస్టు 3 (రాయిటర్)

వియత్నామ్‌లో శాంతి సాధనకు యత్నాలు జరుగుతున్నాయని హనోయ్‌లో చర్చలు జరిపివచ్చిన ఘనా ప్రతినిధి క్వెసి అర్మా నేడు ఇక్కడ తెలిపారు.

ఇప్పుడు కానేమీ వివరాలు చెప్పజాలనని పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఘనా అధ్యక్షుడు ఎన్ క్రుమా కు నోచిమిన్ ప్రామాణిక లేఖను ఆయన తీసుకు వచ్చారు.

దానాంగ్‌కు రాకపోకల సౌకర్యాలు

సైగాన్ దక్షిణ వియత్నామ్‌లోని ఇతర ప్రాంతాలకూ దానాంగ్‌కూ మధ్య రాకపోకల సౌకర్యాలను పునరుద్ధరించారు. దానాంగ్ సమీపంలో గెరిల్లాలు ధ్వంసం చేసిన వంతెనల నియత్నామ్ సైనికులు మరమ్మతులు చేసారు.

క్వాంగ్ ఎన్‌గాయి నగరసమీపంలో గెరిల్లాలను తుదముట్టించే కార్యక్రమాన్ని ప్రభుత్వ సేనలు నిర్వహిస్తుండగా సంభవించిన సంఘర్షణలో 22 మంది వియత్కాంగ్ హతులు మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి తెలిపారు.

సైగాన్ సమీపంలో సైనిక విమాన స్థావరంవద్ద బాంబు విసరడాన్ని మినహాయిస్తే సైగాన్‌లో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

వియత్నామ్‌కు మరి 50 వేల మంది సైనికులను పంపడానికి యత్నించడం ద్వారా కొరియా తరహా యుద్ధానికి జాన్సన్ సన్నద్ధమవుతున్నారని సైగాన్ నేడు అధికారికంగా వ్యాఖ్యానించినది.

కృశ్చేవ్‌ను నాసర్ కలుసుకునే అవకాశం

మాస్కో, ఆగస్టు 3 (యు ఎన్ ఐ)

ఈ నెలాఖరులో ప్రెసిడెంట్ జాన్సన్ పోలియో టీకా వేయించుకునేందుకు వచ్చినప్పుడు పోలియో టీకా మాజీ ప్రధాని క్రుశ్చేవ్‌ను కలుసుకుంటారని పశ్చిమ దేశాల దౌత్యవర్గాలలో ఊహాగానాలు ప్రచారమౌతున్నాయి.

కాశ్మీర్‌లో మక్దూమ్ మొహియుద్దీన్ వెల్లడి

గవర్నర్ ప్రసంగంపై సభలో చర్చ సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

గత మార్చిలో జరిగిన హెచ్. ఎస్. సి. మళ్లీపరీక్షలు పత్రాలను రెండు నెలలు ముందుగానే కొంతమంది వ్యక్తులకు అమ్మడం జరిగినదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహిద్దీన్ చెప్పినప్పుడు రాష్ట్ర శాసనమండలి సభ్యులు నేడు దిగ్భ్రాంతి చెందారు.

గవర్నర్ ప్రసంగంపై కౌన్సిల్‌లో నేడు చర్చను ప్రారంభిస్తూ యీ కుంభకోణం అనేక సంవత్సరాల నుండి జరుగుతున్నదని శ్రీ మక్దూమ్ చెప్పారు.

వెంకటరి విద్యా బోర్డులో కొంతమంది బాధ్యతగల అధికారులు కొన్ని ప్రయివేటు పాఠశాలలకు పరీక్షా పత్రాలను విక్రయిస్తున్నారని, ఆ పాఠశాలలు వాటిని "గెస్ పేపర్లు"గా చలామణి చేస్తున్నాయని ఆయన చెప్పారు

నగరంలోని ఒక ప్రయివేటు పాఠశాల ప్రీ-సైన్స్ పరీక్షా పత్రాన్ని ఆయన సభలో చూపించారు. పబ్లిక్ పరీక్షా పత్రానికి ఇది కేవలం నకలు మాత్రమేనని, ఆ పాఠశాలలో పరీక్షకు హాజరైన అభ్యర్థులందరూ ప్యాసీ అయినారని ఆయన చెప్పారు.

ఒక వ్యాపారస్థుని కుమారుడు పరీక్షా పత్రాలను 10 వేల రూపాయలకు కొని, దానిపై లాభం సంపాదించడానికి వ్యాపారం ప్రారంభించాడని, సభ్యుల నవ్వుల మధ్యలో శ్రీ మక్దూమ్ వెల్లడించారు.

అక్రమ నిల్వదారులకు, భూస్వాములకు అనుకూల విధానాలను విడనాడి ప్రజలకు అనుకూలమైన విధానాలను అవలంబించవలసినదిగా శ్రీ మక్దూమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

అక్రమనిల్వదారులు, బ్లాక్ మార్కెట్ దారులు కాంగ్రెస్ పార్టీలోను మంత్రివర్గంలోను కూడా ఉన్నందువల్ల ప్రభుత్వం వారి జోలికిపోవడానికే భయపడుతుందని ఆయన అన్నారు.

వచ్చేఎన్నికలకు కాంగ్రెస్ నిధులు సేకరించాలని, అందువల్లనే ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ దార్ల జోలికి పోవడం లేదని ఆయన ఆరోపించారు.

రక్షణ నిబంధనలను, శాంతియుత ప్రదర్శకులపై ఉపయోగిస్తున్నారని అమాయకులైన సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం ఆడే సంఘ విద్రోహ శక్తులపై మాత్రం వాటిని అమలు పరచరని మక్దూమ్ అన్నారు.

గవర్నర్ ప్రసంగంలో ఆహారసమస్య అధిక ధరల సమస్యవంటి ప్రభావ సమస్యల ప్రస్తావనే లేదని, బెంగుళూరులో జరిగిన ఎ ఐ సి సి సభలలో కూడా ఇంతముఖ్యమైన సమస్యలను గూర్చి చర్చించలేదని ఆయన అన్నారు.

ఆహారధాన్యాన్ని ప్రభుత్వంవేపట్టి వ్యాపారులను జాతీయంచేస్తేతాని పరిస్థితి మెరుగుపడదని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల దిగుమతికి విదేశాలపై ఆధారపడరాదనిఆయనఅన్నారు కరువుభత్యం పెంచాలనే ఎన్. జి. వోల కోర్కెను ఆయన బలపరిచారు.

ఉర్దూను రాష్ట్రంలో రెండవభాషగా ప్రకటించాలని ఆయన అన్నారు.

ఆహారధాన్యాల పంపిణీవిషయంలో దేశం అంతటినీ ఒకే యూనిట్‌గా భావించాలని మాజీ మంత్రి శ్రీ కె కోటిరెడ్డి అన్నారు.

పంటలు బాగా పండించాలనే ఉత్సాహం రైతులలో కల్పించడానికి ప్రోత్సాహాలు కల్పించాలని శ్రీ యం సత్యారెడ్డి అన్నారు.

శ్రీ జి అప్పలస్వామి ఎన్. జి. వోల కోర్కెలను సమర్థించారు.

శ్రీ అబుయూసఫ్ మాట్లాడుతూ, హెచ్. ఎస్. సి పరీక్షా పత్రాలు బయటకు రావడానికి కారకులైన వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు ఎన్. జి. వోలకు కరువు భత్యం పెంచే సమస్యను వివిధ దృక్పథాలనుండి పరిశీలించాలని అన్నారు.

వల్లగొండజిల్లాను రైల్వేమార్గంతో కలపాలని శ్రీ పి. హెచ్. శంకరరావు విజ్ఞప్తి చేశారు.

ఇంగ్లీషుకాని, హిందీకాని రాని ఉపాధ్యాయులుపాఠాలుచెబుతున్నందువల్లనే విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని శ్రీ సి. అప్పయ్య అన్నారు.

శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, అదాయం పన్ను పెరిగినందువల్ల 600 రూపాయల పైగా జీతం పొందే వారికికూడా వేతనాలు పెంచాలని అన్నారు

పోచంపాడు ప్రాజెక్టు క్రింద భూములు మునిగిపోయినవారికి ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని శ్రీ హనుమంతరెడ్డి సూచించారు. కరీంనగర్‌కు రైల్వే మార్గం నిర్మించాలని కోరారు. ఆదిలాబాద్ నుండి రాజురాకు రైలు మార్గం నిర్మించాలని శ్రీ మహమ్మద్ ఆరిఫ్‌ఖాన్ కోరారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య చర్చను ముగిస్తూ అతివాద కమ్యూనిస్టుల సమస్యలనుగూర్చి ప్రస్తావించారు.

(శ్రీ) ఎ. బలరామిరెడ్డిని ఆహారశాఖ నుండి వెంటనే విడుదల చేయాలని కోరారు.

చర్చకు ముఖ్యమంత్రి రేపు సమాధానం ఇస్తారు.

చైనా ఆక్షేపణ

టోక్యో, ఆగస్టు 3 (ఎ.పి.)

ఈ సంవత్సరం తొలి అర్ధభాగంలో భారతదళాలు విమానాలు 26 సార్లు చైనా భూభాగాన్ని అతిక్రమించాయని అంటూ చైనా ఇండియాకు ఆక్షేపణ తెలిపినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించినది

జూలై 29వ తేదీనాడు ఈ ఆక్షేపణ పత్రాన్ని పెకింగ్‌లోని భారతరాయభార కార్యాలయానికి అందించారు.

వావిలాల హక్కుల తీర్మానం త్రోసివేస్తూ స్పీకర్ రూలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 3

ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి వ్యతిరేకంగా ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తెచ్చిన హక్కుల తీర్మానంపై ఎట్టి చర్య గైకొనవలసిన అవసరంలేదని అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు నిర్ణయించారు.

మంత్రి చేసినది తప్పనడానికి ఆధారమేదీ చూపనందున ఇందులో సభా హక్కులకు భంగకరమైనవిషయంకాని సభా ధిక్కారంగా పరిగణించ దగిన విషయంకాని ఏమీ లేదని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

కచ్ యుద్ధఖైదీల పరస్పర బదిలీకి త్వరలో ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (పి టి ఐ)

కచ్ సరిహద్దు పోరాట సమయంలో పట్టుబడిన యుద్ధ ఖైదీలను పరస్పరం అప్పగించుకోవడానికి భారత పాకిస్తాన్ దేశాలమధ్య ఒప్పందం ఇప్పుడు చివరి దశలో ఉన్నదని తెలుస్తున్నది.

పరులేకర్ మృతి

బొంబాయి ఆగస్టు 3 (పి.టి.ఐ)

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ శ్యామరావు విఠ్ఠల్ పరులేకర్ నేటి మధ్యాహ్నం గుండెపోటువల్ల ఇక్కడ ఆకస్మికంగా మరణించారు.

శ్రీ పరులేకర్ అతివాద కమ్యూనిస్టు పార్టీ ముఖ్య సైద్ధాంతికులలో ఒకరు

ఇండోర్ పట్టణంలో కర్ఫ్యూ విధింపు

దౌర్జన్య చర్యలు మితిమీరిన ఫలితం

ఇండోర్, ఆగస్టు 3 (పి టి.ఐ)

ఇండోర్‌లో నేడు మళ్లీ హింసా చర్యలు ప్రజ్వరిల్లిన కారణంగా సాయంకాలం 4-30 గంటలనుండి కర్ఫ్యూ అమలు పరుస్తూ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ కర్ఫ్యూ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల పాటు అమలులో ఉంటుంది పరిస్థితి కుదుటపడకపోతే వచ్చే రెండు రోజులలో రాత్రిపూట కర్ఫ్యూను అమలుపరుస్తామని మేజిస్ట్రేట్ చెప్పారు

నగరంలో దౌర్జన్య మూకలు రాళ్లు ఇతర వస్తువులు విచ్చలవిడిగావిసురుతూ తిరుగుతున్నందున దుకాణాల జారంతా దుకాణాలను మూసివేశారు. ఆర్. టి. సి వారు బస్సులన్నిటినీ ఉపసంహరించుకున్నారు.

ముందు జాగ్రత్త దృష్ట్యా పోలీసులు నిర్బంధించిన సుగ్గురు విద్యార్థులను విడిపించడానికి విద్యార్థుల బృందంఒకట నేటి తెల్లవారుజామునయత్నించడంలో పోలీసులకు వారికి ఘర్షణ జరిగినదీ దానితో మళ్లీ అల్లర్లు ప్రారంభమైనవి

కొన్ని హోస్టల్ గ్రాడ్యుయేట్ తరగతులను తీసివేయాలని ఇండోర్ క్రిస్టియన్ కాలేజి గైకొన్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిరాహారదీక్షలూనిన ఆ సుగ్గురు విద్యార్థులపై దీక్ష విరమించిన వెంటనే పోలీసులు వారిని నిర్బంధించారు.

నిరశనదీక్ష చేస్తున్న విద్యార్థులను ఊరేగింపులో తీసుకువెళ్లాలని 800 మంది విద్యార్థిగుంపు యత్నించగా నిషేధాజ్ఞలు అమలులో ఉన్నందున పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి వారిని చెదరగొట్టారు.

విద్యార్థులు కొంత వెనక్కి తగ్గి కాలేజి గేటుకు ఫర్లాంగ్ దూరంలో ప్రోగయి పోలీసులపై రాళ్లు రువ్వ నారంభించారు,

ఈ అల్లరి వెంటనే ఇతర ప్రాంతాలకు విస్తరించినది.

నేటి అల్లర్లలో వందమంది గాయపడ్డారు. వీరిలో చాలామంది విద్యార్థులే పోలీసుల సమారు 150 మంది అరెస్టుచేశారు. దౌర్జన్యమూకఇండోర్ మహాళా కాలేజీకి నిప్పు పెట్టి వేశారు. రాళ్లు రువ్వారు. పోలీసులు జీపులన్ని తెరగొట్టగా రైలు ప్రయాణమై ఫర్లాంగు దూరం వెళ్ళగానే మళ్ళీ ఆపివేశారు. రాళ్ళ దెబ్బలు తగిలి ప్రయాణీకులు గాయపడ్డారా అనే విషయం తెలియదు ఎందుకంటే జీపులన్ని చూడగానే గార్డు కిటికీలన్నీ మూయించారు.

నిన్న 72 మంది పోలీసులు గాయపడ్డారని ఒకవి పరిస్థితి విషమంగా ఉన్నదని అధికారికంగా తెలిసినది.

భారత సైనికులు చైనా యువతులను అపహరించారని పెకింగ్ ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 3 (రాయిటర్)

ముగ్గురు భారత సైనికులు గత మే 29వ తేదీనాడు చైనీస్ భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించి ఇద్దరు చైనీస్ యువతులను లేవదీసుకుపోయారని చైనా ఒక లేఖలో భారత రాయబార కార్యాలయానికి ఫిర్యాదుచేసినట్లు నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

ఆ యువతులను ఇప్పటికీ తిప్పి పంపలేదని చైనా విదేశాంగశాఖ పంపిన లేఖ ఆరోపిస్తున్నది.

జూలై 29వ తేదీనాడు అందజేసిన ఈ లేఖలో చైనా ఈ సంవత్సరం ప్రథమార్ధ భాగంలో చైనా ఇండియా, చైనా సరిహద్దులలో భారత సైనికులు పదుమార్లు చైనా భూభాగాన్ని అతిక్రమించారని ఆక్షేపణ తెలిపారు.

ఫ్రిజిడెర్‌లో మూడు రోజుల నివాసం

బ్రస్సెల్స్, ఆగస్టు 3 (యుఎన్ ఐ)

బార్సా-బ్రస్సెల్స్ గుడ్స్ ట్రైయిన్ నిన్న ఇక్కడ దింపిన వరుకు మామూలు వరుకు కాదు. చలువ వ్యాగన్‌లో మండి ఒక మనిషి బయపడ్డాడు,

రామెల్ వెయిన్ కోనియాన్ 28 సంవత్సరాల వాల్సాలైల్వేకూలీ చలువ వ్యాగన్‌లో ఉండగానేఎవరో తలుపులు మూసేశారు. రైలు ఇక్కడికి చేరడానికిమూడురోజులుపట్టింది. వెయిన్ కోనియాన్ మళ్లా డిగ్రీల ఉష్ణోగ్రతలో అన్న పానీయాలు లేకుండా మూడురోజులు ఉండవలసి వచ్చినది ఆయన ఎన్నో సార్లు ఇనుప కడ్డీలతో తలుపులపై కొట్టి శబ్దం చేశాడు కాని ఎవరూ ఆ శబ్దాన్ని గమనించనే లేదు.

ఇక్కడ వ్యాగన్ తలుపులు తెరవగా అందులో మండి మనిషి బయట పడ్డాడు. వెంటనే ఆస్పత్రికి చేర్చి చికిత్స ప్రారంభించారు. ఆయన పూర్తిఆరోగ్యాన్ని కోలుకోవడానికి కొన్ని రోజులు పట్టగలదని డాక్టర్లు చెప్పారు.

పి. వి. జి. రాజు డర్బీషైర్ ఆస్పత్రిలో చేరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

రాష్ట్ర విద్యా మంత్రి (శ్రీ) పి. వి. జి. రాజును ఇంగ్లాండ్‌లో డర్బీషైర్‌లోని ఒక ఆస్పత్రిలో చేర్చినట్టు (శ్రీ) పి. వి. జి. రాజు సతీమణి సాంస్కృతిక వ్యవహారాల మంత్రి (శ్రీ) ఎ. ఆర్. అప్పారావుకు ఒక లేఖ (వాసారు ఆస్పత్రి)లో శ్రీ రాజు చికిత్స పొందుతున్నారని ఆయన శారీరకంగాను మానసికంగాను కోలుకొంటున్నట్టుఆమె లేఖలో పేర్కొన్నారు.

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి యుగోస్లావియా పర్యటనకు వెళ్ళినప్పుడు జూలై 28వ తేదీనాడు ప్రెసిడెంట్ టిటో స్వయంగా విమానాశ్రయానికివచ్చి ఆయనకు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం.

అవినీతి నిర్మూలనకై విజిలెన్స్ కమిషనర్‌కు హెచ్చు అధికారాలు

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీచర్చలో శ్రీ తెన్నేటి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 3

అవినీతి నిర్మూలనకై విజిలెన్స్ కమిషనర్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు అసెంబ్లీలో సూచించారు.

గవర్నర్‌కు ధన్యవాదాలర్పించే తీర్మానంపై చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా సూచించారు

విజిలెన్స్ కమిషనర్‌కు తగినంత సిబ్బందినికూడా ఇవ్వాలని ఆయన అన్నారు. అవినీతి నిర్మూలనపై సంతానం కమిటి చేసిన సిఫార్సులను అమలుపరచాలి. ఆ కమిటి సూచించినట్టు వార్తా పత్రికలలో వచ్చే అవినీతి కేసులపై దర్యాప్తుజరపాలి. దీనికిగాను రహస్యంగా పని చేసే ఒక కమిటీని ఏర్పాటుచేయాలి. సరిపోలనిర్వహణ యంత్రాంగంలో బాధ్యులైన వారే అవినీతి నిర్మూలన పట్ల శ్రద్ధ చూపడం లేదు దీని వల్ల అవినీతి మరింత పెచ్చు పెరుగుతున్నదని ఆయన విమర్శించారు.

ప్రధానమైన సమస్యలపై మంత్రులు చేసే ప్రకటనలు వాస్తవికతకు అనుగుణంగా ఉండడంలేదని ఆయన అన్నారు

పతిపక్షాలు చేసే నిర్మాణాత్మకమైన విమర్శలను ప్రభుత్వం చురుకనగా చూస్తున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవడం అవసరం. ప్రజలను కలుసుకొని వారి కష్ట సుఖాలను విచారించడానికి ముఖ్యమంత్రి ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని శ్రీ తెన్నేటి అన్నారు.

ఆహార సమస్య

ఆహారసమస్య కష్టరూపం ధరించినదనే విషయం అందరికీ తెలిసి నప్పటికీ వ్యవసాయ మంత్రి మాత్రం అంగీకరించరని శ్రీ విశ్వనాథం అన్నారు. వినియోగదారుల సహకారసంఘాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసు కొనడానికి ప్రభుత్వం ఏమి చర్యలు గైకొన్నదో తెలపాలని ఆయన కోరారు. ప్రజలు సమర్పించే పిటిషన్లపై ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలి.

ప్రభుత్వానికి, ప్రజలకూ సద్యోపాన్నిహిత్వం నెలకొనడానికి అదొక్కటే ఉత్తమమైనమార్గమని ఆయన అన్నారు

కొత్త పన్నులు

గవర్నర్ ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ కొత్త పన్నులు విధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తున్నదని శ్రీ విశ్వనాథం అన్నారు. పన్నుల విధింపు గరిష్ఠ ప్రమాణానికి చేరినదని కేంద్రానికి తెలిపినట్టు రాష్ట్ర ప్రభుత్వమే మళ్ళీ పన్నులు విధించాలను కోవడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

విశాఖపట్టణం వద్ద ఉక్కు ఫ్యాక్టరీకి నెలకొల్పేవిషయంపై నిర్ణయం గైకొనడానికి కేంద్రప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నదో అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన కొనసాగించాలనీ దానికి అవసరమైన నిధులు కేటాయించాలని శ్రీ పి నరసారెడ్డి (కాం) కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ముంపు సంభవించే ప్రాంతంలోని వారికి పునరావాస కల్పనకు చర్యలు గైకొనాలని కూడా ఆయన అన్నారు

రైల్వే మండలం

పౌర్ సెంట్రల్ జోన్‌లో గుంతకల్ డివిజనులను చేర్చాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అన్నారు.

కంట్రోళ్ళ విధింపే ఆహార కొరతకు కారణమని చెప్పనవసరంలేదని ఆయన అన్నారు. పరిపాలనా శాస్త్రాన్ని అనుసరించి కంట్రోళ్ళు ఉత్పత్తి చేయాలని శ్రీకల్లూరి (మిగతా 8వ పేజీలో)

చిలకలగూడా శీతాఫల్ మండి, మెట్టుగూడా,
లాలాగూడా, వారర్ కాలనీ

వాస్తవ్యులకు శుభవార్త!

రేపే ఆరంభమవుతోంది

(1965 ఆగస్టు 5 గురువారం)

జంటనగరాలలో సరికొత్త డ్రైక్లీనింగ్ సంస్థ

Apex
ELECTRIC DRY CLEANERS

11-4-907 చిలకలగూడా సమీప టాకీస్ వద్ద,
సికిందరాబాద్ (ఫోన్: 75980)

ఈ శుభసందర్భంగా మూడు రోజులు
అనగా ఆగస్టు 5, 6, 7 తేదీలలో
పులన్, సిల్కు, రెడీమేడ్ దుస్తులపై
50% తగ్గింపు

(B.A.P.)

నగరంలో రేషనింగ్ ప్రతిపాదనపై నేడు అసెంబ్లీలో చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 3

డిసెంబర్ లోగా హైదరాబాద్-సికిందరాబాద్ నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనపై అసెంబ్లీలో రేపు చర్చ జరుగుతుంది.

తక్కువ రుణాలను భూమితనఖా బ్యాంకులద్వారా పంపిణీ చేయాలన్న మరో ప్రతిపాదనపైకూడా అసెంబ్లీ రేపు చర్చ జరుపుతుంది.

నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే (శ్రీ) తెన్నేటి విశ్వనాథం నగరంలో డిసెంబర్ లోగా చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెడతామంటూ పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ అది నిజమేనా అని ప్రశ్నించారు. అది నిజమే అయితే ముఖ్యమంత్రి ఆ విషయాన్ని సభలోనే ప్రకటించి ఉండవలసినదని అన్నారు.

ముఖ్యమంత్రి (శ్రీ) బ్రహ్మానంద రెడ్డి సమాధానమిస్తూ తెలుగురాష్ట్రాలలో జరిగిన సంప్రతుల సమావేశం దీర్ఘకాలికజాతీయ ఆహార విధానాన్ని నిర్ణయించడానికి నియమించిన అరుగురు సభ్యుల కమిటీ జూలై 31, ఆగస్టు ఒకటవ తేదీలలో న్యూఢిల్లీలో సమావేశాలు జరిపి ఆరంభంలో మూడు జిల్లాలకు తగ్గని జనాభా కల నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించినదని తెలిపారు. ఈ సిఫార్సుపై ఆరవ తేదీనాడు జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో పరిశీలన జరిగి తుది నిర్ణయం గైకొనవలసిఉన్నదని ఆయన అన్నారు

ఆ ఉపసంఘం నిర్ణయాలు ఢిల్లీలోనే ప్రకటించబడినాయని అన్ని పత్రికలలో అచ్చయినాయని ముఖ్యమంత్రిచెప్పారు. హైదరాబాద్ తిరిగి వచ్చినాక నిన్న కాను ఆ నిర్ణయాలనే మళ్ళీ చెప్పానని అన్నారు.

సభ్యుల కోర్కెపై ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనపై రేపు సభలో చర్చ జరపడానికి అంగీకరించారు. గవర్నర్ ప్రసంగంపై సభ చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చిన తర్వాత ఈ విషయంపై చర్చ జరుగుతుంది.

తక్కువ రుణాలను భూమి తనఖా బ్యాంకులద్వారా పంపిణీ చేయాలన్న ప్రతిపాదనపై కూడా రేపు సభలో చర్చ జరిపించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

పంచాంగం

బుధవారం ఆగస్టు 4 1965

స్వస్తిశ్రీ శాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర శ్రావణ శుక్ల అష్టమి రాత్రి గం 11-33 నిండ వరకు. తదుపరి నవమి ప్రాతి నక్షత్రం గం 2-33 నిండ వరకు తదుపరి విశాఖ. వర్జ్యం రాత్రి గం. 8-16 నిండ నుండి 9-08 నిండ వరకు.

ఉదయం వ్యాపార పంచాంగ ఫలము యములకు విలువైన వస్తువులు కొనుగోలు చేయుటకు క్రీడారంగమునకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగమునకు. ఇ భూమి తులకండి సహాయా పేక్షకు అనుకూలము.

వ్యాపారరంగం:- అంగారము వేడి. మూసెలు మూసగింజల, ధర హెచ్చును. ప్రతి బుధవారాన స్టాకులు పేర్లు ధర యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 4 ఆగస్టు 65

మాస్టర్ తారాసింగ్ పునఃప్రవేశం

దేశ రాజకీయ ఆర్థిక దృశ్యం చూస్తూన్న నిష్పాక్షిక పరిశీలకులకు, దిగజారుడుస్థితిని గమనిస్తున్న వారికి, ఆశావాదం సడలిపోయి క్రమంగా మనస్సూ హృదయం, మొద్దుబారడం అనివార్యమనిపిస్తున్నది. పరిణామం గమనించినా నిస్పృహతప్ప మరొక టి ఎదురవడంలేదు. పరిస్థితులు చక్కబడకపోయనే చిహ్నాం ఒక్కటైనా గోచరించదు. కందిపప్పు సరఫరా నుండి కాశ్మీర్ సమస్యవరకూ అన్నీ అసందర్భంగానే ఉన్నాయి. పరిణామానికి తగిన అనుభూతి తెచ్చుకునే శక్తికూడా ప్రజలకు తగ్గిపోతున్నది. యంత్రవత్ గా జీవిస్తున్నారు.

దేశంలోఉన్న విచ్ఛిన్నకర శక్తులు చాలవేమో అన్నట్లు పంజాబ్ లో మాస్టర్ తారాసింగ్ వానప్రస్థం విడిచి మళ్ళీ రాజకీయాలలోకి వచ్చారు. గజ్జెకట్టి రంగస్థలం పైన నిలబడ్డారు. వికిర నృత్యానికి ముందు "అలరిప్పు" ప్రారంభించారు. "పంజాబీ సుబా"నినాదాన్ని దుమ్ము దులిపి పైకి తీశారు. "నృపతీ! వగపేటికి చల్లచిందినన్!"—అన్న అనుభవజ్ఞులాలి నిర్లిప్తతను వైరాగ్యాన్ని తలుచుకుని ఊరట చెందవచ్చునుగాని అంతులేని సమస్యలు కొంత ఆరాటాన్ని కలిగించక మానవు. షేక్ అబ్దుల్లా ఉండనే ఉన్నాడు. వైరా భక్తులైన అతివాద కమ్యూనిస్టులున్నారు. నాగాలాండ్ విద్రోహులున్నారు. దక్షిణాన ద్రవిడ మున్నేట్ కజగమ్ ఉంది. కచ్ సమస్య, వైరా దురాక్రమణ సమస్య ఉండనే ఉన్నాయి.

దేశానికి యివన్నీ చాలవన్నట్లు మాస్టర్ తారాసింగ్ అభిప్రాయపడి, యథాశక్తి విచ్ఛిన్నతకు తను కూడా మళ్ళీ కృషిచేస్తేగాని వీల్లేదనుకుని యింతవృద్ధాప్యంలో కూడా నడుం బిగించారు. దేశంలోని సిక్కులు. ముస్లిములు, క్రిస్టియను వగైరా మైనారిటీల భవితవ్యం దెబ్బతినబోతున్నాయట ముస్లిములూ, క్రిసియన్లూ పక్షాన పైతం ఆయన వకాల్తా పుచ్చుకున్నారు. అంచేత పంజాబీ సుబాకోసం తీవ్రమైన ఆందోళన మళ్ళీ ప్రారంభిస్తారట పంజాబీ సుబా ఏర్పడితే సిక్కుల సమస్య తీరుతుందేమోగాని. క్రిసియన్లూ. ముస్లిముల భవిత వ్యామికి ఎలా లాభకరమవుతుంది? ఆ మైనారిటీలు కూడా ప్రత్యేక "సుబా"లు కోరితే తనకభ్యంతరంలేదని భావం కావచ్చును.

మాస్టర్ తారాసింగ్ యీమధ్య మద్రాసు వెళ్లారు. తన గురువూ. హితుడూ. కూర్మి నెచ్చెలి అయిన రాజాజీతో రహస్య మంతనాలుజరిపారు. రాజాజీఉపదేశించినతారకమంత్రమేమిటో గాని, తారాసింగ్ కుకొండంత ఉత్సాహం వచ్చేసింది. కాంగ్రెస్ పతనంతోసంకాశి: మహామునివలె తపస్సు చేసున్న రాజాజీ దేశవిచ్ఛిన్నకర శక్తులన్నింటిని ఆశీర్వదిస్తూంటారు. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న కసి ఆ రూపం దాల్చింది. అందుకే షేక్ అబ్దుల్లా చేపలకు "భళి భళి" అంటారు. తారాసింగ్ ను "దిగ్విజయీభవ"అని ఆశీర్వదిస్తారు. ఈ దేశం ఖండఖండాలుగా చీలిపోయినా ఆయనకు బాధలేదుగాని కాంగ్రెస్ పైకక్ష తీర్చుకోవడమే రాజాజీ చరమోత్కర్ష.

దేశం ముఖ్యమా, తన స్వంత కార్పణ్యాలు ముఖ్యమా అనేది ఆయన సవాడో తేల్చేసుకున్నారు ప్రపంచ శాంతికోసం ఆయా రాజ్యాధినేతలకు ఉత్తరాలు వ్రాస్తారుగాని స్వదేశంలో రాజకీయ శాంతిని భంగపరిచే వారందరినీ చేరదీసి ప్రోత్సహిస్తూంటారు.

మన జాతీయ శీలంలోనే పెద్దలోపం ఏదో ఉంది. లేకపోతే ఎటుచూసినా యింత వికిర ప్రవర్తన ఏమిటి? పంజాబీ సుబా నినాదం కోసం ముస్లిములనూ, క్రిసియన్లనూ రెచ్చగొట్టే నికృష్ట స్థితికి దిగడం ఘోరమని కూడా తారాసింగ్ కు అనిపించలేదు. మైనారిటీ వర్గాలను పాలకవర్గంనిర్లక్ష్యం చేస్తున్నదనడం దారుణమైన అసత్యమని తెలిసికూడా అలా అబద్ధమాడడానికితారాసింగ్ వెనుదీయడంలేదు.

ఏమిటి యీదేశం? ఇన్ని సమస్యలతో ఎందుకు బాధపడుతున్నది? జాతీయ తాభావం యింతగా హరించిపోతున్నదెందువల్ల? లోపం ఎక్కడుంది?—ఇవన్నీ ప్రశ్నలు. వాటికి జవాబులు దొరకటం లేదు. జాతీయతకు పెట్టని కోటగా నిన్న మొన్నటి వరకూ నిలిచిన కాంగ్రెస్ యివాళ ఎక్కడికక్కడ బీటలువేసి సంకుచిత స్వార్థపరులైన పదవీ వ్యామోహితులతో నిండిపోయింది. మహోన్నతుల నాయకత్వం పోయి మూడవశ్రేణి నాయకుల చేతుల్లో పడింది. వాళ్లకు దూరదృష్టిలేదు; విచ్ఛిన్నకర శక్తులను అదమిపెట్టి దేశాన్ని సుసంఘటితంగా. పటిష్టంగా ముందుకు నడిపించే దక్షత లేదు. కనీసం తమలోతమకు ఐకమత్యం, లక్ష్యశుద్ధి—అవీ లేవు! చుక్కాని లేని నౌకవలె దేశం ఎటో పయనిస్తున్నది. ఢిల్లీ పెద్దలు యికనైనా మేల్కొని వజ్రసంకల్పం తెచ్చుకుని తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తేతప్ప, పద్మవ్యూహం నుండి జాతి బైటపడలేదు.

ఉగాండా ప్రధానికి ఢిల్లీ యూనివర్సిటీ సన్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (యు యస్.ఐ)

ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటేకు ఢిల్లీ విశ్వవిద్యాలయం ఈ వల రవ తేదీన ప్రత్యేక స్నాతకోత్సవంలో గౌరవ పట్ట ప్రదానం చేస్తుంది.

రాజకీయ పర్యావలోకనం

విశృంఖలంగా పెరిగిపోయిన ప్లానింగ్ కమిషన్

దేశంలో ప్రజాశక్తులు ప్రారంభించి పదిహేను సంవత్సరాలు గడిచినా అనేక రంగాలలో అభివృద్ధిని సాధించలేక పోయాము అందులో ప్రధానంగా ఆర్థిక అసమానాలలో ద్రవ్యోల్బణంతో లోటు ఆర్థిక విధానంతో, అస్తవ్యస్తంగా దరిదాపులూనక బాధపడుతున్నాం వాల్లవ ప్రజాశక్తి రాజీపడుతున్న సమయాలలో కూడా ప్రజాశక్తి సంఘం పరిణామైన కార్యక్రమాలమరూపొందించలేక ప్రజల పాలుభూతిని పొందలేక అనేక విమర్శలకులోనుగావల్సి వస్తున్నది. ఈ విమర్శలన్ని పాలకవర్గపార్టీతో దేవినదిశావు.

ఇటీవల మద్రాసులో దక్షిణ భారత వాణిజ్యమండలిలో డాక్టరు రామస్వామి మొదలియారు ప్లానింగు కమిషన్ ను నిశితంగా విమర్శించారు. పరిపాలనా దక్షతలోగాని, రాజకీయాలలోగాని, మేధావంతతోగాని, వాణిజ్య పారిశ్రామికరంగాలలోగాని యింకా అనేక విషయాలలో పండిన అనుభవంగడించిన వారాయిన ఆయన విమర్శ సహేతుకంగాను యుక్తియుక్తంగాను వివేకవంతంగాను ఉన్నదని నిష్పాక్షికులంతా అంగీకరిస్తారు.

ప్లానింగు కమిషన్ అనేది పార్లమెంటుతో నిమిత్తంలేకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తుంది. కమిషన్ సభ్యులలో ఒకరిద్దరిని మినహాయిస్తే మిగతా వారంతా పరిపాలనానుభవం లేనివారు కొంతమంది ఆర్థికనిపుణులు కూడా ఉన్నారు. కొంతమంది సభ్యులుకూడా ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసికొన్నారు. వీరిని తొలగించుటకు అవకాశం లేదు. మంత్రి మండలి ఉండే రీతిలో కార్యతలు లేవు ద్వంద్వ పరిభుత్వంగా వ్యవహరిస్తుంది.

ఈవాడు కొంతమంది రాష్ట్రమంత్రులు ప్రణాళిక సంఘం ముందు చేతులు కట్టుకొని నిలబడి. కాళ్ళేయపడుతున్నారు. రాష్ట్రాల ప్రణాళికలకు ఆర్థిక స్తోమత సంపాదించుటకు కొంతమంది ప్రణాళిక సభ్యులను ఒత్తిడి చేస్తున్నారు. ప్రణాళిక సంఘం రాష్ట్రాలకు ఆదేశాలిస్తుంది. విధిగా రాష్ట్రాల్లో పాటించాలి సలహా సంఘంగా ప్రవర్తిస్తూ ప్రణాళిక సంఘం తుదకు ద్వంద్వ పరిభుత్వంగా మారిపోతున్నది.

ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పినట్లు మరొక ప్రణాళిక ప్రారంభించేముందు ఒక సంవత్సరంపాటు ఆగి మన శక్తి సంపదనంతా వ్యవసాయరంగంమీద కేంద్రీకరించి స్వయం సమృద్ధిని సాధించటం ఉత్తమం. దేశంలోని స్థితులను అవగాహన చేసికొనక, లోపభూయిష్టమైన విధానాలను పరిరక్షించకొంటంత ఆశతో ముందుకుపోవుట సమయోచితంకాదు. రాజకీయ నాయకులు యథార్థవిషయాలను మభ్యపెట్టి ప్రజాశక్తులను గురించి అట్టహాసంతో అర్భాటం చేయటం తగదు. టన్నుల

యన్. యన్. రావు

కొద్దీ ఉపన్యాసాలు చేసేబదులు ప్రజల కడగండ్లను యిసుమంతైనా తీర్చుటకు ప్రయత్నించటం బాధ్యత అనిపించుకొంటుంది

పైనాన్సు కమిషన్ శాస్త్రాలకు ఎంతవరకు ఉపయోగపడుతుంది? ఈ సంగతి కూడా ఆలోచించాలి ఉన్న ఆర్థిక వనరులనే రాష్ట్రాలు పంచుకోవాలి. అంతకుమించి ఫైనాన్సు కమిషన్ పెద్దగా చెప్పే పనుంటుంది? ప్రభుత్వాల ఆదాయాలలో ఎక్కువ భాగం కేంద్రం అధీనంలో ఉంటుంది. అట్టి పరిస్థితులలో రాష్ట్రాలకు లభించేదెమిటి? అయితే యిక్కడ కొంత లోపం వున్నది. పెద్దగా కార్యాన్ని ఒత్తిడి చేసి గోలచేసే రాష్ట్రాలకు ఎక్కువ మొత్తం లభిస్తున్నది. విషయంగా మనలుకొంటున్న రాష్ట్రాలకు తక్కువ డబ్బు వస్తున్నది ఈ పక్షపాత వైఖరి కేంద్రం ఎంత తొందరగా విడనాడితే దేశానికి అంత క్షేమకరం. "పడ్డే బిడ్డకు పాలన్నీ లభిస్తాయి. శాంతంగా ఉండే బిడ్డను పట్టించుకోరు"అనే ధోరణిలో వున్నది కేంద్రం.

నేడు దేశం అత్యవసర పరిస్థితులలో ఉన్నది. అనేక అగ్ని పరీక్షలు దేశాన్ని ఎదుర్కొంటున్నాయి ఈశాన్య పైనాన్సు వైఖరి తంగొప్పిగలిగిస్తున్నది. మరొక వైపు వైనావారి పెడద దేశంలో పలు అపోర సమస్యా, నిరుద్యోగ సమస్య ఎగుమతుల సమస్య విదేశమారక ద్రవ్య సమస్య, దేశరక్షణ సమస్య మొదలగు నవి విలయ తాండవం చేస్తున్నాయి ఇట్టి విషపరిణామాలను అధిగమించుటకు వాణిజ్య బృందంవారు ముఖ్యంగా డుం కట్టాలి. కొంతసేపు వాళ్ళవ ప్రజాశక్తుకు 26 వేల కోట్లు వుండాలని కాపేపు తగ్గించాలని యిష్టమొచ్చిన రీతిలోమాట్లాడటం దేశానికిఉపయోగంగా ఉండదు. యథార్థపరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సాధ్య సాధ్యాలను కూలంకషంగా చర్చించి ప్రభుళ్ళానికి సంపూర్ణ సహకారాలు అందివ్వాలి. ప్రభుత్వం కలిగించే సదుపాయాలను వినియోగించుకోవాలి. అయినప్పటికీ కాని చానికి విమర్శించడం తగదు. దేశం సర్వతో ముఖ వికాసం చెందుటకు గట్టిగా కృషిచేయాలి ఎగుమతుల మీద లభించే విదేశీమారక ద్రవ్యాన్ని దుర్వినియోగం చేయరాదు. ప్రభుత్వాన్ని మోసం చేదామనే సంకల్పం విడవాడి సత్యసంధతతోనే మెలగాలి సంఘ విద్రోహులను ప్రభుత్వ దృష్టికి తేవాలి.

వాలుగో ప్రణాళిక స్వరూపమును సరిగా నిర్ణయించుకొని శక్తికిమించిన పెట్టుబడితో ప్రణాళికలు వేసికొని పోతుంటే అవిపాస్తవిక విడ్డూరములై విషపరిణామాల వలయంలోకి తోసుకుపోకుండా ఉండాలని శ్రీ శాస్త్రి ముందే హెచ్చరించారు.

ప్రస్తుతం ప్రణాళిక సంఘం కార్యాలయం బ్రహ్మాండంగా పెరిగిపోయింది. పార్లమెంటుతో నిమిత్తం లేకుండా ద్వంద్వ ప్రభుత్వంగా మారిపోయింది తలకుమించిన భారంతో, విదేశాలనుండి అప్పులు తెచ్చి ప్రాజెక్టులను నిర్మిస్తున్నాము వాటివల్ల ఫలితాలు యింకా పొందలేదు. దుబారాను తగ్గించుకొని, పొదుపు చేస్తుకోవాలి.

శ్రీ మొదలియారు సూచించిన విషయాలను ప్రభుత్వం శ్రద్ధగా గమనించి లోటు బాట్లను సరిదిద్ది దేశం సర్వతో వైభవానికి పాటుపడుతుందని ఆశించుదాము.

మూడు సవరణ బిల్లులు ప్రవేశపెట్టడానికి అసెంబ్లీ అనుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

వినోదపు పన్నుచట్టం. ఇండియన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చట్టాలను సవరిస్తూ మూడు బిల్లులు ప్రవేశపెట్టడానికి రాష్ట్ర అసెంబ్లీ నేడు రెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డికి అనుమతి ఇచ్చినది

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రవేశపెడుతున్నవి 16 నుండి 33 శాతం వరకు వినోదంపన్ను విధిస్తున్నారు. రాష్ట్రమంతటా ఒకే వినోదం పన్ను రేటును విధించి తద్వారా స్థానిక వ్యవహారాల సంస్థల ఆదాయాన్ని పెంచడానికి బిల్లు కలిగిస్తూ వినోదపు పన్నుచట్టాన్ని సవరిస్తూ బిల్లు ప్రవేశపెడుతున్నారు.

నిజాంరాజాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో పనాలయ్యే వినోదపు పన్ను మొత్తంలో 9 శాతం కంటోన్మెంట్ బోర్డుకు రేటాయించడానికిబిలుకలిగిస్తూ ఈ చట్టానికి సవరణ ప్రతిపాదిస్తున్నారు

6 పైసలకు తక్కువ విలువగల స్టాంపుల ముద్రణ విరమించబడనదని కాబట్టి వినోదం పన్ను స్టాంపుల రూపంలోనే చెల్లించాలని పేడన్ను చట్టాన్నుండి తొలగిస్తూ బిల్లును ప్రవేశపెడుతున్నారు.

ఈ చట్టంను ఉల్లంఘించిన సందర్భాలలో విధించే జరిమానాను ఐదు వందల రూపాయల నుండి వెయి రూపాయలకు పెంచుతూ ఈ చట్టాన్ని సవరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అడ్వొకేట్లుగా నమోదు కావడానికి చెల్లించవలసిన స్టాంపు డ్యూటీని 625 రూపాయల నుండి 250 రూపాయలకు తగ్గిస్తూ ఇండియన్ స్టాంపుల చట్టాన్ని సవరిస్తూ బిల్లు ప్రవేశపెడుతున్నారు.

అటార్నీలుగా నమోదుకావడానికి చెల్లించవలసిన స్టాంపు డ్యూటీకి సంబంధించిన భాగాలను ఈ చట్టం నుండి తొలగిస్తున్నారు. లోకాయి. కలకత్తా హైకోర్టులకు మాత్రమే అటార్నీలను నమోదుచేసుకునే అధికారం కలదు.

రాష్ట్రంలో ఉన్న ఆస్తులకు సంబంధించిన వ్యవహారాలు మద్రాసులో రిజిస్టరీ చేయడం వలన రాష్ట్రానికి 60 వేల రూపాయల నష్టం కలుగుతున్నది స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చట్టానికి ప్రస్తుతం ఉద్దేశించిన సవరణవల్ల ఇకముందు ఈ విధమైన నష్టానికి అవకాశం ఉండదు.

ప్రస్తుతం ఈ చట్టం కింద, రిజిస్ట్రార్లు తమ అధికార ప్రాంతానికి బయట ఉన్న ఆస్తులనుకూడా రిజిస్టర్ చేయవచ్చు.

హోమియోపతి ఔషధాలకు డ్రగ్స్ చట్ట నిబంధనల వర్తింపు

ఎన్ కృష్ణారావు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

భారత ప్రభుత్వం నియమించినహోమియోపతిక్ ఫార్మకోపియాకమిటి సిఫార్సులు వచ్చేవరకు, మందులచట్టానికి సంబంధించిన నిబంధనలను, హోమియోపతి మందులకు వర్తింపజేసే విషయంలో నిర్ణయం గైకొనకూడదని, ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్రోర్డు పక్షాన శ్రీ, ఎన్ కృష్ణారావు నేడు ఇక్కడ చెప్పారు

రేపటిరోజునఇక్కడప్రారంభమయ్యే ఔషధముల ఉత్పత్తిదారుల అఖిలభారత శివ సమావేశంలో ఈ సమస్య చర్చకు వస్తుంది. శ్రీ కృష్ణారావు దీనికి సంబంధించిన నివేదికపై తన అభిప్రాయం వెలిబుచ్చుతూ, ఏవైద్య విధానానికి చెందినవుటికి సాధారణకలిగిన ఏ ఔషధముల ఉత్పత్తుల అమ్మకాలపై ఒకవిధమైన అజమాయిషీ ఉండాలనే అభిప్రాయంపట్ల హర్షం వ్యక్తంచేశారు.

ఫార్మకోపియా కమిటి సిఫార్సులు చేరేవర్యంతం మందులచట్టంనిబంధనలను హోమియోపతి ఔషధాలకు వర్తింపు చేయకూడదని ఆయన సూచించారు అప్పుడైనను ఈ నిబంధనలను అమలు పరచే బాధ్యతను, ఆయుర్వేద యునానీ హోమియోపతి వైద్య విభాగాలకు సంబంధించిన చట్టాలనుఅమలుపరుస్తున్న భారతీయ వైద్యశాఖకు అప్పగించాలని ఆయన కోరారు

మందుల చట్టంలోని నిబంధనలకు సవరణలను ప్రతిపాదించే విషయం కూడా ఈ సమావేశంలో పరిశీలించాలని శ్రీ కృష్ణారావు సూచించారు.

బంగారం కంట్రోల్ ఉత్తరువును వెంటనే రద్దు చేయాలి

పరాబుల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఆగస్టు 3

బంగారం కంట్రోలు ఉత్తరువును వెంటనే రద్దుపరచి బులియన్ వ్యాపారాణిజ్యాన్ని పునరుద్ధరించాలని. మొన్నటి రోజున ఇక్కడ జరిగిన అఖిల భారత పరాబుల సంఘం కార్యవర్గ సమావేశంలో అభ్యర్థించారు. ఈ సమావేశానికి పరాబుల సంఘం వైస్ప్రెసిడెంటు శ్రీ శాలీ అహమ్మద్ సోనెవాలా అధ్యక్షత వహించారు.

శ్రీ శాలీ మహమ్మద్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను నిన్నటి రోజున ఇక్కడ పత్రికా ప్రతినిధులకు అందచేస్తూ బంగారం విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానం సంపూర్ణంగా విఫలమైందని చెప్పారు. బంగారం కంట్రోలు ఉత్తరువువల్ల వాణిజ్యంతారుమారు కావడం మాత్రమేగాక, లక్షలాది వర్ణకారులు, వగలు తనేవారు జీవనోపాధి కోల్పోయి వారని ఆయన తెలిపారు. ఈ విధానం వల్ల దేశంలోకి స్వచ్ఛమైన బంగారం అక్రమ రవాణా అధికమైంది. కాగా ప్రభుత్వాదాయానికి నష్టం సంప్రాప్తించింది.

స్వేచ్ఛమైన బంగారం అమ్మకం, కొనుగోళ్ళపై విధించిన నిర్బంధాలవల్ల బంగారం వస్తువులపట్ల అరక్షి అధికమైంది బంగారం వస్తువుల విషయంలో భారీ యెత్తున బ్లాక్ మార్కెటు వ్యాపారం జరుగుతూంది.

బంగారం విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని మార్చువేయాలని ఆయన వక్కాణించారు. దేశంలోకి అక్రమంగా రవాణా చేసినటు అంచనా వేసిన 4వేల కోట్ల రూపాయిల విలువగల బంగారంలోను 48 కోట్ల రూపాయల విలువగల బంగారం మాత్రమే బయట పెట్టబడింది.

రిపబ్లిక్ దినోత్సవంనాడు మద్రాసులో అరెస్టులు

మద్రాసు, ఆగస్టు 3 (యు ఎస్)

ఈ సంవత్సరం జనవరి 26వ తేదీన హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో ప్రభుత్వం విచక్షణా రహితంగా అరెస్టులు చేసిందనే ప్రతిపక్ష ఆరోపణను నిన్న ఇక్కడ మద్రాసు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం ఖండించారు.

శ్రీ అబ్దుల్ వాహాబ్ (ముస్లిం లీగ్) కు సమాధానమిస్తూ, రిపబ్లిక్ దినోత్సవం రోజు 2294 డి యం కె పార్టీకి చెందినవారని, 17 గురు తమిళపార్టీ వారిని మాత్రం అరెస్టు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఢిల్లీలో ఆగస్టు 16న జనసంఘం ప్రదర్శనలకు జనగాం ప్రతినిధులు

జనగామ, ఆగస్టు 3

అఖిలభారత జనసంఘం, కచ్ ఒప్పందానికి నిరసనగా ఆగస్టు 16న పార్లమెంటు ఎదట జరపడానికి ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పాల్గొనేటందుకు జనగామ తాలూకా నుండి 60 మంది కార్యకర్తలు బయలుదేరడానికి మొన్నటిరోజున ఇక్కడ జరిగిన కార్యకర్తల సమావేశంలో నిర్ణయించారు రాష్ట్ర జనసంఘపార్టీ కార్యదర్శి శ్రీ ఎ లక్ష్మీనారాయణ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ కచ్ ఒప్పందం భారతజాతికి ఒక కళంకమని దీనిని అమలు జరపనియకండా అన్ని విధాల యెదర్కొనడానికి సిద్ధంగా వుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

గడువు దాటిన మున్సిపల్ ఎన్నికలను తోసివేయడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వంగాని మున్సిపల్ అధికారులుగాని, ప్రతిపక్షాలకు సరైన వివరాలు అందజేయడంలేదని ఆయనసమీక్షించారు. తెలంగాణాలోకూడా మున్సిపల్ ఎన్నికలు వెంటనేజరపాలని ఆయన కోరారు.

ఎన్నికలను రైతులకు సహాయంలో సంబంధిపేయకపోవడంలుకునిరసిస్తూ తీర్మానించారు.

జనగామలో ఫస్టుగ్రేడ్ కాలేజిని బాలికోన్నతపాఠశాలకు సెలకొల్పవలసిన అగత్యాన్ని గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మహబూబ్ నగర్ లో సురవరం ప్రతాపరెడ్డి వర్ధంత్యుత్సవం

వనపర్తి, ఆగస్టు 3

మహబూబ్ నగర్ జిల్లా సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన ఆగస్టు 25 వ తేదీన మహబూబ్ నగర్ లో సురవరం ప్రతాపరెడ్డి వర్ధంత్యుత్సవం జరుగుతుందని సమితి కార్యదర్శి శ్రీ సి మహదేవయ్య ప్రకటిస్తున్నారు. సురవరం ప్రతాపరెడ్డి వర్ధంత్యుత్సవ సందర్భంలో జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు జరుగుతాయి. ఉత్తీర్ణులైన వారికి ప్రతాపరెడ్డి స్మారకబహుమతులు ఇస్తారు. పోటీలు ఆగస్టు 25 వ తేదీ ఉదయం మహబూబ్ నగర్ లో జరుగుతాయి. ఒక్కొక్క పోటీకి ప్రతికళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొనవచ్చును. పోటీలలో పాల్గొనే విద్యార్థుల వివరాలు ఆగస్టు 15 తేదీలోగా జ్యోతిర్మయి కార్యదర్శికి పంపాలని ఈ సంస్థ కార్యదర్శి తెలుపుతున్నారు.

కవితా సంకలన గ్రంథ ప్రచురణ

జ్యోతిర్మయి అధ్యక్షతన ఈ జిల్లాలోని కవుల కవితా సంకలన గ్రంథం ప్రకటించాలని నిర్ణయించబడింది మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కవులేగాక ఉద్యోగరీత్యా ఈ జిల్లాలో నివశిస్తున్న కవులుకూడా తమ రచనలను ఆగస్టు 31 వ తేదీ లోపల పంపాలని, ఈ సంస్థ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

బడిపిల్లల ఆరోగ్యం పట్ల ప్లానింగ్ కమిషన్ అశ్రద్ధ

సి. డి. దేశ్ ముఖ్ విమర్శ: ఇతోధిక వసరుల కల్పనకై అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 3

పాలుగవ పంచవర్ష ప్రణాళికలో విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన జాతీయ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి, ఆ కార్యక్రమాన్ని అమలు పరచేందుకు అవసరమైన వసతులు కల్పించాలని ఢిల్లీవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ సి. డి. దేశ్ ముఖ్ ప్లానింగ్ కమిషన్ కు నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల ఆరోగ్య వ్యవహారాలపై జాతీయ మండలి శివ సమావేశాన్ని ప్రారంభోత్సవం చేస్తూ మాట్లాడుతూ మాట్లాడేటప్పుడు చదువుకునే విద్యార్థుల ఆరోగ్య విషయం గురించి శ్రద్ధ తీసుకోవటంలో ఇండియా ఇతర దేశాలకన్నా చాలా వెనుకబడి యున్నారన్నారు.

కుటుంబ నియంత్రణ అధికారోద్యోగుల పదవులు అనుకొన్నంత విజయవంతం కానందువల్ల జనాభా పెరుగుదల తగ్గకపోవచ్చన్నారు. ఆపరిస్థితిలో చిన్న పిల్లల ఆరోగ్యం బాగా దెబ్బతినగలదన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ మళిలా నయ్యర్ మాట్లాడుతూ దేశంలోని ఆరోగ్య విద్యా శాఖల మంత్రులను, అధికారులను పాఠశాల ఆరోగ్యకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ కార్యక్రమంఅత్యంత శ్రద్ధతో అమలు జరపాలన్నారు.

ఇంతవరకూ జరిగిన కార్యక్రమాలపట్ల నిరాశాజనకంగా యున్నదంటూ. డా॥ మళీలానయ్యర్ వాల్లవ ప్రణాళికలో తగినంత నిధులను ఆరోగ్య కార్యక్రమానికి కేటాయించకపోవడం శోచనీయమన్నారు

దేశంలో అన్ని ప్రాథమిక పాఠశాలలూ వర్తించేటట్లు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని విస్తరింపచేయాలన్నారు డా॥ నయ్యర్

స్కూలు పిల్లల ఆరోగ్యవిషయంలో ప్రజలుకూడా బాధ్యత వహించేటట్లు చేయాలంటే వారివద్దనుండి ధనసహాయం ఈ కార్యక్రమానికి లభ్యపడేటట్లు చూడాలని, ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్యక్రమం గురించి తగుశిక్షణ ఇవ్వాలనిడా॥ సుశీలానయ్యర్ సూచించారు.

భూటాన్, బెంగాల్ సరిహద్దులో నిఘా

కలకత్తా ఆగస్టు 3 (పి.టి.ఐ)

భూటాన్ నుండి ఎవరో వాపారిపోయి రావడానికి అవకాశమున్నందున భూటాన్-బెంగాల్ సరిహద్దుపై గస్తీ దళాలన్నిటికి అప్రమత్తంగా ఉండాలని బెంగాల్ ప్రభుత్వం నేడు ఉత్తరు జారీ చేసినది. భూటాన్ రాజుపై హత్యా ప్రయత్నం జరిగినందున ఈచర్య గైకొనటం జరిగినది.

పత్రికా వార్తలు

స్వర్ణకారుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

అయ్యా!

బంగారంకంట్రోలుఫలితంగాఅపజేసిన దుర్భరంగా తయారైన స్వర్ణకారులకు తమ పిల్లల చదువు సమస్య తీవ్ర విషయంగా పరిణమించింది. పుస్తకాల ఖర్చు ఫీజులు, వారి స్కూల్ డ్రెస్ లకు డబ్బులేక కారవడుతున్నారు

కనీసం మెట్రిక్యులేషన్ తప్పినవారు లేదా కంపార్టుమెంటల్ గా ప్యాసయిన స్వర్ణకారుల పిల్లలకైనా ప్రభుత్వము వారు ఉద్యోగములనయినా ఇప్పించడం మెట్రిక్యులేషన్ తప్పినవారు కంపార్టుమెంటల్ గా ప్యాసయిన వారు మరి హైదరాబాదు, నికింద రాబాదు విగరాలలో చదువుటకు వీలులేక అలిగఢ్ మెట్రిక్ లేక మధ్యప్రదేశ్ పి యు సి చదివేందుకై ఇతర పట్టణములకు వెళ్ళవలసి ఉంది. అచదువుకు ఫీజులుఎక్కువట్టి ఫీజులు రాకపోకలకు ఖర్చులు చాలా అధికం. అందువలన ప్రభుత్వము వారు స్వర్ణకారుల పిల్లలలో ఇట్టి విద్యార్థులకు విద్యాసౌకర్యాలు కల్పించి సహాయపడగలరని స్వర్ణకారులతరపున, వారి పిల్లల తరపున మరీమరీ విజ్ఞప్తి చేస్తున్నాను.

హైదరాబాద్ పి. జయప్రకాశ్

* * *

సర్వం పేటలో వీధి లైట్లు అవసరం

అయ్యా!

సర్వంపేట గ్రామములో రాత్రుళ్ళందు. రోడ్లపై వీధిలైట్లు సరూరు. వారం రోజులనుండి వెలగడంలేవు. దీని వల్ల చీకట్లో ప్రజలు బయటకు పోలేక యిబ్బందులు పడుతూ ఉన్నారు.

గ్రామ పంచాయతీ కమిటీవారు యీ నెల ఎలక్ట్రిక్ బిల్లు చెల్లించవలసిన ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేశారు.

రాత్రివేళలో వీధులు చీకటిమయముగా ఉన్నందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సర్వంపేట: ఎన్. అయిలయ్య

* * *

వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరా

అయ్యా!

మహబూబ్ నగర్ జిల్లాలోని మొగలిగిడ్డ గ్రామానికి 1961 సంవత్సరం నుండి విద్యుచ్ఛక్తి సౌకర్య

వాణిజ్యభూమి

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో మందకొడితనం

హైదరాబాద్, ఆగస్టు 3

హైదరాబాద్, ఆగస్టు 3

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం ఏమీ జరగక చాలా మందకొడి ధోరణిలో ముగిసింది. అవరేటర్లు ఎవరూ ఏ కంపెనీ షాటాలలోనూ ఆసక్తి కనబరచలేదు.

ముగింపు ధరలు (ఆగస్టు 3)

అర్జెంటు షాటాల జాబితా -

టెక్స్టయిల్స్:- అజమ్‌జాహి 87-50 డి. బి. అర్. 72-00 ఎమ్ ఎస్ కె 1-50 సిర్ సిల్క్ 6-81. ఉస్మాన్‌షాహి 37-00 మార్వాలమ్మి 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00 పెన్‌గనర్ టెక్స్టయిల్స్ 75-00. తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్:- అల్విన్ మెటల్స్ 11-31; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది 1-50 మోపెడ్స్ ఇండియా 10-00; ఆంధ్రా ఫౌండ్రి 7-50.

కెమికల్స్:- కెమికల్ ఫార్మ్యూటికల్ 15-00 కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50 బయోకెమికల్స్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:- పింగళి రెడి 9-00; వజీర్ సుల్తాన్ 82-50 తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00 లోయర్ ఫ్లోర్ 5-75 ఆస్బెస్టాస్ సిమెంట్; 86-00. పోటరీస్ 12-00, సర్వమ్ సిమెంట్స్ 100-00, ఇండియన్ డెటోనేటర్స్ 100-00. ఆటోఫిన్ బిమిటెడ్ 47-00 సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్ షుగర్ 68-40

గవర్నమెంటు సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4శాతం (1976) 97-25. 4 1/2 శాతం. (1974) 97-75 4 1/4 శాతం(1970) 97-00, (1972) 92-00, 4శాతం (1967) 97-00, (1968) 97-00. (1969) 96-50, (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం(1975) 94-00.

డిబెంచర్లు:-

తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫెరెన్స్ షాటాల జాబితా:-

నిజామ్ షుగర్ 5 శాతం 18-75 నిజామ్ షుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76 సిర్ సిల్క్ 6 శాతం 125-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75 సర్వమ్ సిమెంట్స్ 9.8 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగు 9 5శాతం 100-00, ఆంధ్ర ఫౌండ్రి 9 3శాతం 75-00 తెలంగాణా స్పిన్నింగ్ 9 3శాతం 10-00

రైతులు :-

ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనె గింజల మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 3

రేడి ధరలు:-

అముదాలు 92-00. ఆముదం 19-00, వేరుసెనగ 120-00, వేరుసెనగ నూనె 29-00, వేరుసెనగ కేకు 83-50

యూనిట్ రేటు

బొంబాయి ఆగస్టు 3

రేపటి రోజున (4వ తేదీ) యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు. అమ్మకంధర 10-15, తిరిగి కొనుగోలు ధర 10-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి ఆగస్టు 3

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో వ్యాపారం చాలావరకు జరిగింది మొత్తంమీద 150బేళ్ళ వ్యాపారం జరిగింది

ఎ.సి.సి మొగలాయి జరిల్లా (ఆగస్టు) ప్రారంభ ధర 792 00 ముగింపు ధర 792 00.

ముగింపు ధరలు (ఆగస్టు 3)

టీల్స్:- కాకా అర్జినర 151-50. ఇండియన్ బరన్ 25-30

టెక్స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 66-20 సెంట్రల్ ఇండియా 73-00 సెంచరీ 639-50, ఇండియా యునైటెడ్ అర్జినరీ 14-80, ఇండియా యునైటెడ్ వాయిదా 1-40కోహినూర్ 281-00, ఫౌండర్స్ 414 - 00 కిర్లోస్ 219-50

మిశ్రమజాబితా:- అపోసిడేలుడ్ మెటలికంపెనీ 146 25 బేలాపూర్ 84-00, బొంబాయి బర్మా పొతది 45-40 బొంబాయి పెట్రోల్ 1-38 ఇండియన్ కాపర్ 2-66 కెమికల్ రేయాన్స్ 392-00 హిందుస్థాన్ మెటార్స్ 16.56 ప్రీమియర్ ఆటోమొబైల్స్ 82-70 ప్రీమియర్ నస్ట్రీమర్ 190-50 సిండియా 14-24 కాకా కెమికల్ 18 92 కాకాలోకోటిస్ 224-00, వోల్టాస్ 203-00 యునికుండ్ బరన్ 15-88 ఖటావ్ 47-50. కాకామిల్స్ 42-25 ఒరిస్సా సిమెంట్ 10-16 శివరాజ్‌పూర్ 15-76 కాకా అయిల్స్ 45-25 కాల్‌చంద్ నగర్ 154 00. విమ్‌కో 194-50

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం

మంగళవారం, 3-8-1965

తెల్ల జొన్నలు	75-00 85-00
చట్టి జొన్నలు	
పచ్చ జొన్నలు	60-00 69-00
పసుపు	120-00 180-00
కందులు	86--00 94-00
ఎర్రకందులు	76-00 80-00
పెసలు	85-00 96-00
మినుములు	68-00 76-00
శనగలు	134-00 125-00
ఉలవలు	62-00 64-00
బెల్లం	38-00 45-00
మిర్చి	160-00 221-00
చింతపండు	155-00 227-00
ఉల్లిగడ్డ	16-00 20-00
గోధుమలు	118-00 125-00
ఎర్రగోధుమలు	90-00 95-00
మక్కగోధుమలు	108-00 114-00
కుసుమలు	80-00 88-00
నువ్వులు	140-00 180-00
ఉలుతిపలుకు	115 00 122-00
పెబిస్తా,	160-00 165-00
ఆముదాలు	90-00 96-00
ప్రత్తిగింజలు	54-00 58-00
పెద్దకందిపప్పు	125-00 127-00
చిన్నకందిపప్పు	113-00 114-00
మినప పప్పు	94-00 97-00
పెసరపప్పు	121-00 127-00
శెనగపప్పు	
సిరిశెనగపప్పు	124-00 125-00
ధనియాలు కొత్తవి	200-00 205-00
చింతలుతీసాయ	110-00 112-00
మాసె (10కిలోలు)	29-00

బొంబాయి మార్కెటు

మంగళవారం, 3-8-65

వెండి రేడి	300-00
పుదిన	94-00
పొడపసం	6000-00
కర్పూరం	29-00
సీసం	495-00
రాగితుక్కు	1075-00
తుత్తునాగం	620-00
తగరం	810-00
కొబ్బరి నూనె	48-50
మిరియాలు	28'-00
బంగారాలు	855-00

మానెగింజలు రేడి

వేరుసెనగ పెద్దవి	72-00
నిజాం	78-00
కోరమాండల్ రేడి	75-00
అవిసె చిన్నవి	59-50
అవిసె పెద్దవి	61-50
ఆముదాలు (మద్రాసీ)	43-50
ఆముదాలు పెద్దవి	43-50
వేరుసెనగ నూనె	80-25
అవిసె నూనె	25-00
ఆముదము (మొదటి)	20-25
ఆముదము (రెండు)	18-15

షామీర్‌పేట ప్రాంతంలో తుపాకి కాల్పుల అభ్యాసం

ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ ఆగస్టు 3

మేడ్చెల్ తాలూకా షామీర్‌పేట రేంజీలలో భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు తుపాకీకాల్పుల అభ్యాసాన్ని నిర్వహిస్తున్నది. ఆగస్టు 8వ తేదీ ఉదయం 8 గంటలనుండి సాయంకాలం 4 గంటలవరకు ఈ అభ్యాసం జరుగుతుంది కాల్పుల సమయంలో మనుషులుగాని, పశువులుగాని ప్రమాద ప్రాంతంలో వుండకూడదు రేంజీలలో సైనికాధికారులు ఉపయోగించిన పరికరాలు వేటినీ తాకుటగాని, కదిలించుటగాని చేయరాదు ప్రేలని తూటాలను ముట్టుకొనరాదు కనీసం వాటిదగ్గరకు కూడా పోరాదు అటువంటివి ఏమైనా కనిపించినప్పుడు ఆ విషయాన్ని ఆ గ్రామాధికారికి తెలియజేయాలి. అతను ఆ విషయాన్ని దగ్గరి పోలీసుస్టేషనుకు తెలియజేస్తాడు ప్రేలనితూటాలు ప్రమాదకరమైనవి వాటిని ఏమాత్రం కదిపినా ప్రాణాపాయం సంభవించగలదు. ఈ అభ్యాసాలవల్ల ప్రజలకెవరికైనా ఎవరికి ఆస్తులకుగాని నష్టం సంభవించినట్లయితే ఆ విషయాన్ని ఆ సైనికాధికారుల వెంట వుండవలసినిడిప్యూటులేయబడినవారికి వెంటనే అధికారికి తెలియజేయాలి నష్టంవాటిల్లిన వారంరోజులలోగా ఆ విషయమై దరఖాస్తు చేయవలసివుంది ఆ తరువాత దరఖాస్తులు పరిశీలించబడవు

పరిహారద్రగ్రామాలు - 1 ఉప్పరపల్లి 2 బొమ్మరాసిపేట 3 పొన్నాల్ 4 కిశవపూర్, 5 అంకిరెడ్డిపల్లి 6 గండిసరవంపల్లి.

వియత్నాం సమస్యపై సమితితీసుకునే చర్యకు అమెరికా సమరన

డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 3 (యూనిటర్)

వియత్నాం యుద్ధం శాంతియుత పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి తీసుకునే ఏ చర్యనయినా అమెరికా సంపూర్ణంగా సమర్థిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు

దక్షిణ వియత్నాంలోకి చొచ్చుకొని రావడంద్వారా ఉత్తర వియత్నాం దురాక్రమణ జరుపుతున్నదనీ ఉత్తర వియత్నాం స్వయంగా పూనుకుంటేనే ఇక్కడ శాంతి పాటించబడుతుందని తాము భావిస్తున్నామని ఆయన చెప్పారు

యుద్ధం ద్వారా బలప్రయోగం ద్వారా శాంతి సాధించబడదనే విషయం ఎదుటి పక్షం వారు గుర్తించినప్పుడే శాంతియుత పరిష్కారాని అవకాశ పర్చబడుతుందని ఆయన అన్నారు.

వియత్నాం సమస్య పరిష్కారానికి జరిగే కృషిలో ఐక్యరాజ్యసమితి ఏ విధమైన పాత్ర వహించాలని అమెరికా ఆశిస్తున్నదనే ప్రశ్నకు సమాధానమిస్తూ శాంతియుత పరిష్కారానికి కమ్యూనిస్టులను సమ్మతింపజేయడానికి అధికార వర్గాల ద్వారా కృషి చేయడం లేదా ఐక్యరాజ్యసమితియే స్వయంగా ఇందుకు పూనుకోవడమనే రెండు మార్గాలు కలవని డీన్ రస్క్ సమాధానమిచ్చారు.

ఉత్తర వియత్నాం దాడులు విరమించాలని కోరుతూ విధాని శాస్త్రి పైనిజెంట్ టిటోలు జారీ చేసిన సంయుక్త ప్రకటనపై ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు

ఉత్తర వియత్నాంపై బాంబులు వేయడాన్ని శాశ్వతంగా ఆపివేయడంగా జరిగిందని ఈ వల్ల వ్యవధిలో నే తీవ్రమైన దుష్పలితాలు కల్గినవని డీన్ రస్క్ అన్నారు.

ఫరాకా బారేజి నిర్మాణం పట్ల పాకిస్తాన్ ఆక్షేపణలు

రావల్పిండి ఆగస్టు 3 (రాయిటర్)

పశ్చిమ బెంగాల్‌లో ఫరాకా బారేజి నిర్మాణంపట్ల తూర్పు పాకిస్తాన్‌కు తటస్థంగా 'సమదాయకమైన అంశాల పై' చర్చలు జరపడానికి ఇండియా పాకిస్తాన్‌ల నిపుణులు సమావేశం కావడానికి ఇండియా అంగీకరించాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరినట్లు నిన్న టిరోజున సేవల్ అసెంబ్లీకి చెప్పారు.

"బారేజి నిర్మాణానికి అవసరమైన యంత్రాలను సమకూర్చుతున్న" పోలియట్ ప్రభుత్వానికి ఈ బారేజు నిర్మాణాన్ని ఇండియా కొనసాగించడం వల్ల తూర్పు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టం కలుగుతుందని" తెలియపరచినట్లు విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి అబ్దుల్ అవాల్ ఖాన్ తెలిపారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ లాభాలు తగ్గుదల

అసెంబ్లీకి సమర్పించిన వార్షిక నివేదికలో వెల్లడి

హైదరాబాదు ఆగస్టు 3 (ఎ. ఎన్. ఎస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిజాంసుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన గత సెప్టెంబర్ నెలాఖరులో ముగిసిన సంవత్సరపు వార్షిక నివేదికను అసెంబ్లీకి సమర్పించారు

నిరుడు ఫ్యాక్టరీకి 77 51 633 రూపాయలు లాభం రాగా అంతకు ముందు సంవత్సరంలో 78 66 747 రూపాయల లాభం వచ్చిందని వార్షిక నివేదిక తెలిపింది పరిశీలన సంవత్సరంలో 4 62 621 టన్నుల చెరకును అంతకు ముందు సంవత్సరంలో 6 లక్షల టన్నుల చెరకును ఫ్యాక్టరీలో గానుగ ఆడించినట్టు పేర్కొనబడింది

నిరుడు ఫ్యాక్టరీలో చెరకు గానుగ ఆడేళ్ళ కిత్తగడానికి రైతులు చెరకును సరిగా సరఫరా చేయకపోవడమే కారణంగా వెదికి పేర్కొన్నది. ఫ్యాక్టరీ జోన్‌లో 7 ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు చెల్లింతయారు చేయడానికి విస్తృత చర్యలతో పనిచేసే 10 గానుగలు ఏర్పాటైనవి ఖండ సారి చక్కెర విత్తులకు చెల్లింతయారు చేసే విద్యుచ్ఛక్తి గానుగ అక్కు రైతులు తమవద్దవున్న చెరకును సరఫరా చేసారు ఫ్యాక్టరీకి వీరంతా భారీఎత్తున చెరకును సరఫరా చేసినవారు నిరుడు ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన 47.242 4 టన్నుల చక్కెరలో 10-21 శాతం దిగుబడి అయినది. అంతకు ముందు సంవత్సరంలో కేవలం 901 టన్నుల చక్కెర ఉత్పత్తితగా 10-405 శాతం దిగుబడి అయినట్టు ఫ్యాక్టరీ వార్షిక నివేదికలో వివరించబడినది

మగర్ ఫాక్టరీ వ్యవసాయ క్షేత్రాలలో పగటున సరకానికి 37.73 టన్నుల వంతున 2 22 775 టన్నుల చెరకు ఉత్పత్తి అయినది. అంతకు ముందు సంవత్సరంలో యకరానికి పగటున 48.42 టన్నులవంతున 2 37 917 టన్నుల చెరకు వండింది. విడివడుకుంటకురిసిన భారీవర్షాల ఫలితంగా చెరకు పంట దిగుబడితగ్గింది. 1964 మార్చిలో నిజాం 2 ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభమైనది. ఈ మధ్య కాలంలో ప్రయోగాత్మక పద్ధతులపై ఉత్పత్తి కొనసాగింది

నిరుడు 890 662 టన్నుల మిశ్రాయి పదార్థాలు ఉత్పత్తి కాగా అంతకుముందు సంవత్సరంలో 601-75 టన్నులు ఉత్పత్తి అయినట్టు నివేదికలో తెలుపబడినది.

గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యల

మోటుపల్లి బాబూరావు ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 3

మోటుపల్లి బాబురావు రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల శాఖ రాష్ట్రమంత్రి ఇలా ప్రకటించారు.

స్వాతంత్ర్య సమర యోధుల విషయములో శ్రీ పి కమ్మారెడ్డి నాయకత్వమున మేము రాష్ట్ర ముఖ్యమంత్రిగారి వద్ద శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారి సమక్షంలో యిటీవల ఒక మెమోరాండమును సమర్పించాము దీని ప్రతిని రెవెన్యూ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డికి యిచ్చాము మేము మెమొరాండములో పేర్కొన్న ముఖ్య అంశములు దయతో పరిశీలించి రాజకీయ బాధితుల జాబితాలో చేర్చని సంస్థలను చేర్చవలసి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా రెవెన్యూ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి గారు నన్ను కోరారు. ఈ విషయాన్ని ఆర్థికశాఖ మంత్రి శ్రీ బి. విశ్వనాథం గారికి తెలియజేసి వారి సలహా తీసుకుంటాను

స్వాతంత్ర్య సమర యోధుల జైలుకు వెళ్ళిన వారు)పేర్లు ధరఖాస్తులు అందచేయవలసిన తేదీలో మితము లేకుండా యీ జాబితాలో చేర్చుటకు ప్రభుత్వం అవకాశం కలిగించింది. ఈ సందర్భంలో తగు చర్యలు గైకొనుటకు రెవెన్యూమంత్రి శ్రీ గున్న రామచంద్రారెడ్డి పత్రికా విలేకరులకు కార్యదర్శి శ్రీ యల్ లక్ష్మణదాసు యీ నెల 8 వ తారీకు గుంటూరుజిల్లాకు రావలసి వచ్చినట్టు పాత్ర ఆధారాలతో ధరఖాస్తులను రెవెన్యూమంత్రికి అందజేయుటకు గుంటూరుకు రావలసినదిగా జిల్లాలోని స్వాతంత్ర్య సమర యోధులను కోరుచున్నాను.

జిల్లాలస్వాతంత్ర్యసమర యోధుల సమావేశము

గుంటూరుజిల్లా రాజకీయమహాపథకు త్వరలో నీ రాజధానిలో జరుగనున్నవి అప్పుడే జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సమావేశము జరుపుటకు అవసరమైన ఏర్పాట్లు చేయబడుచున్నవి కనుక 1920 నుండి కొనసాగిన స్వాతంత్ర్య పుద్యమములో పాల్గొని కారాగారములు చవిచూచిన స్వాతంత్ర్య సమర యోధులకు యీ సమావేశమునకు పోరుకావలయునని విజ్ఞప్తి చేయుచున్నాను.

కంట్రోళ్ళరద్దుకు విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

సుబ్బారావు (కాం) విజ్ఞప్తి చేసారు. వివిధ పత్రికా మిత్రులు పిల్లలకు పాఠాలు చెప్పే బదులు తమ బడాల హెచ్చింపుకోసం ఉపాధ్యాయులు సగర విధులలో ఊరేగింపులు జరుపుతున్నారని ఆయన సమర్పించారు. ప్రభుత్వ యంత్రాంగంలోని సిబ్బందిలో సగం మందిని తొలగించాలని కూడా ఆయన అన్నారు.

పంచాయతీరాజ్‌ను "అధర్మరాజ్"గా ఆయన అభివర్ణించారు.

వర్క్ చార్జిడ్ ఉద్యోగుల పర్మినెంటు క్రమబద్ధం చేయాలని శ్రీ ధర్మ విఠలం (కాం) మాచిలారు.

కొంత మంది మతోన్మాదులు జరుపుతున్న జాతి వ్యతిరేక కార్యకలాపాలను శ్రీ వందే మాతరం రామచంద్రరావే పత్రికా దృష్టికి తెచ్చారు. ముస్లిమ్ వేదికపై జాతి వారని నగరంలో కొంత మంది ప్రచారం చేస్తున్నట్టు ఆయన చెప్పారు

ఇటారీ, భోపాల్ మధ్య తిరిగి సరాసరి రాకపోకలు ప్రారంభం

సికిందరాబాద్, ఆగస్టు 3 (యు.ఎన్.ఐ)

ఇటారీ, భోపాల్ సెక్షన్‌లో సరాసరి రాకపోకలు ఆగస్టు 4వ తేదీ బుధవారం అంటే రేపటి నుండి తిరిగి ప్రారంభమవుతాయి. గత నెల 28 వ తేదీన రైలు కట్టకు గండు పడడంవల్ల సరాసరి రాకపోకలకు అవరోధం ఏర్పడినది.

భారత నౌకాదళానికి నాలుగు రష్యన్ జలాంతర్గాములు

న్యూఢిల్లీ ఆగస్టు 3 యుఎన్ఐ

భారత నౌకాదళానికి నాలుగు జలాంతర్గాములను కొనడానికి రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఒకఉన్నతాధికార ప్రతినిధి వర్గం ఈనెల 14 వ తేదీ నాడు మాస్కో వెళ్ళగలదని తెలుస్తున్నది

రూపాయలలో ధరచెల్లించేపద్ధతిపై ఈ కొనుగోలు జరుగుతుంది.

గోవా సమస్యపై మైసూరు ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని అభ్యర్థన

బెంగుళూరు, ఆగస్టు 3 (పి.టి.ఐ.)

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప రాజీనామా చేసి, గోవా ప్రస్తుత పరిస్థితి కొనసాగాలని లేక మైసూరులో విలీనంచేయ్యాలనే ప్రజాందోళనకు నాయకత్వం వహించాలని మైసూరు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎస్ కె పట్ల నేడిక్కడ అన్నారు

గోవాలో పరిస్థితి మార్పు ఎన్నికల ప్రతిపాదనను అంగీకరించే అధికారం ముఖ్యమంత్రికి లేదనిఅవిధంగా చేయడం మైసూరు అసెంబ్లీ పట్ల అవిశ్వాసంపన్నటించడమే కాగలదని శ్రీ కె పట్ల అన్నారు

గోవాసమస్యపై ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి లేనిపక్షంలో అసెంబ్లీ అత్యవసర సమావేశం జరపాలని ఆయన అన్నారు.

గోవాపై మైసూరు వాదాన్ని అంగీకరించని పక్షంలో రాజీనామా చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

పోలెండ్‌కు ముడి ఇనుము అమ్మకం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

భారతదేశం నుంచి 4 లక్షల టన్నుల ముడి ఇనుమును 1965 సంవత్సరం అంతమయ్యే లోగా పోలెండు దేశానికి విక్రయించటానికి పోలెండ్ వాణిజ్య ప్రతినిధివర్గంతో నిన్నఇక్కడ ఒప్పందం జరిగింది.

బేగంపేట వద్ద ఎయిర్ లైన్స్ స్థావరం మార్చకూడదని విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 3 (పిటిఐ)

బేగంపేట విమానాశ్రయం వద్దనున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్యాలయ సేవలకు సావధానాన్ని ఎత్తివేయ వద్దని ఆంధ్ర పౌరక్షేమ సంఘం కోరింది. యావత్ దేశం మంత్రితశాఖ చర్చ చేపట్టడానికి కార్యకర్తల కృషి చేస్తూ దని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు ఇక్కడ చెప్పారు

అఖిల భారత ఎయిర్ లైన్స్ కార్మిక సేవల్ సిబ్బంది యూనియన్ (హైదరాబాదు ప్రాంతం) వార్షికోత్సవంలో శ్రీ గురుమూర్తి ఉపన్యసిస్తూ బేగంపేట వద్దనున్న స్థావరాన్ని ఎత్తివేయమని హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని తెలిపారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పార్లమెంటు సభ్యుడు శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఈ స్థావరాన్ని ఎత్తివేస్తారని కార్మికులు భయపడ వలసిన అవసరం లేదని చెప్పారు ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం మాత్రమే గాక పార్లమెంటులో కూడా ఈ విషయం చర్చకు వచ్చిందని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ యు తులు తెన్నేటి విశ్వనాథం కాలాల గోపాల కృష్ణయ్య పార్లమెంటు సభ్యులు శ్రీ మతి యశోదా రెడ్డి ప్రసంగించారు సేవల్ డైరెక్టర్ శ్రీ దావర్ సిబ్బందికి హామీ ఇచ్చారు

యూనియన్ అధ్యక్షుడు శ్రీ డి వి రావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఎగుమతి దిగుమతి వాణిజ్యంలో తరుగు

న్యూఢిల్లీ ఆగస్టు 3 (యుఎన్ఐ)

విదేశ వాణిజ్యంలో 1964-65 సంవత్సరంలో చాలా తరుగు ఉన్నట్టు కలకత్తాలోని వాణిజ్య సమాచారశాఖ డైరెక్టర్ జనరల్ నివేదికమంటి తెలుస్తున్నది.

గత సంవత్సరంలో రక్షణకు సంబంధించిన వస్తువులు పరిశుద్ధ ఖాతాలో కొన్నామరికొన్ని వస్తువులు మినహాయించగా మొత్తం 1268 కోట్ల 81 లక్షల రూపాయల సరుకు దేశంలోకి దిగుమతి అయింది ఎగుమతులు మొత్తం 888 కోట్ల 89 లక్షల రూపాయలకే పరిమితమైనాయి

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

నిజాంసాగర్‌లో గరిష్ఠ నీటి మట్టం హెచ్చింపునకు యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 3

నిజాంసాగర్ రిజర్వాయర్‌లో అనుమతించిన నీటి మట్టం పెంచాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు

ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వం కార్యాలయం కసరత్తు చేస్తున్నదని శ్రీ రామచంద్రరావు దేశపాండేకు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పి. వి. నరసింహారెడ్డి పై విషయం తెలియజేశారు

రిజర్వాయర్ అడుగున భాగంలో ఇసుక పేట గురించి తదితర అంశాలు గురించి పరిశీలిస్తున్నారని ఈ దర్యాప్తు సంగతినడుస్తూతమాత్రమే ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ పి. వి. నరసింహారెడ్డి తెలిపారు

కాల్వలు సక్రమంగా నిర్వహించకపోవడంవల్ల గత సంవత్సరం రిజర్వాయరులో నీరు తక్కువగా నిలువ ఉన్నదనే విషయం ప్రభుత్వం గమనించినదా అని శ్రీ జానిలాల్ గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, గత సంవత్సరం రిజర్వాయర్‌లో నీరుతక్కువ ఉండడానికి కారణం తగినంతగా వర్షాలు లేకపోవడమేనని శ్రీ నరసింహారెడ్డి చెప్పారు

అమ్మకం పన్ను చట్టానికి సంబంధించిన కొన్ని నిబంధనలను పురస్కరించుకొని కొన్ని కేసులలో ముందే అమ్మకం పన్ను వసూలు చేయబడుతున్నదనీ క్రితం సంవత్సరం వాణిజ్యానుగుణించి సమర్పించిన లెక్కలు అధారంగా ఆ సంవత్సరం కాకాశికంగా పన్నునిర్ణయించబడుతున్నదని శ్రీ పి. రామగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు

గత సంవత్సరం అమ్మకంపన్ను ఎగవేతకు సంబంధించిన 11823 కేసులు పట్టుబడినవనీ, 61లక్షల 27 వేల రూపాయలు జరిమానాలు చెల్లించబడినవని ఆయన చెప్పారు.

రాష్ట్ర హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో రాష్ట్రంలో అగ్నిమాపకదళాలు కార్యకలాపంగురించి వివరిస్తూ అగ్నిమాపకదళాల సంఖ్యను పెంచడానికి పతిపాలూరా కేంద్రంలో ఒక అగ్నిమాపకదళం కార్యాలయం నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక అంచనా వారి కార్యక్రమాన్ని రూపొందించినదనీ చెప్పారు రాష్ట్రంలో మొత్తం 172 తాలూకాలు ఉన్నాయనీ ఈ తాలూకాలలో ప్రస్తుత 48 తాలూకాలలో మాత్రమే అగ్నిమాపక దళం కార్యాయాలు ఉన్నాయని గత సంవత్సరం లదుపోట్ల మాతవంగా అగ్నిమాపకదళం కార్యాలయాలు నెలకొల్పబడినవని మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పారు.

రాష్ట్రంలో గరిష్ఠస్థాయి చేయబడిన 69 సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ 82 వ్యవసాయ క్షేత్రాలలో మాత్రమే ప్రస్తుతం పనిజరుగుతున్నదని రెవెన్యూ శాఖ వారు ఇంతవరకు భూములను కేటాయించకపోవడంవల్ల మిగతా వ్యవసాయ క్షేత్రాలు పనిచేయడంలేదని కె మారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సహకారశాఖ మంత్రి శ్రీ కోటరామస్వామి తెలియజేశారు.

ప్రస్తుతం పరిశీలిస్తున్న సమిష్టి వ్యవసాయ సంఘాలలో 8 సంఘాలకు మొత్తం 6 వందల రూపాయల లాభం వచ్చిందని జాతీయ సమిష్టి వ్యవసాయ సంఘాలకు మొత్తం 89 వేల 5 వందల రూపాయలు నష్టంవచ్చినదనీ 24 సంఘాలు ఇప్పుడే పనిప్రారంభించినదని ఆయన తెలియజేశారు.

1963 64 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హెలోర్టులో, ప్రభుత్వానికి వస్తుతేలంగా 1582 కిట్ దరఖాస్తులు దాఖలు చేయబడినవని, శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు

ఈ సంవత్సరం ఏప్రిల్ నెల మధ్య నాటికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 107 కిట్ దరఖాస్తులను విచారణకు స్వీకరించినదని ఆయన చెప్పారు.

మార్కెటింగ్ శాఖను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలా, ప్రత్యేక శాఖగానే కొనసాగించాలా అనే విషయాన్ని ఇంకా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయశాఖామంత్రి శ్రీ బలరామి రెడ్డి తెలియజేశారు.

రాత్రింబగళ్ళు నగరంలో గస్తీ

హైదరాబాద్ ఆగస్టు 3 పిటిఐ

పోలీసుశాఖలోని ట్రాఫిక్ విభాగానికి చెందిన సంచారబృందం నిన్నటినుండి నగరంలో రాత్రింబగళ్ళు పనిచేస్తున్నది. ఈ బృందం రోడ్ ట్రాఫిక్‌కు సంబంధించిన అన్ని కేసులను గమనించి అవసరమైన చర్యలు గైకొంటుందని నగర పోలీసు కమిషనర్ శ్రీ ప్రహ్లాదసింగ్ నిన్న ఇక్కడ విలేకరులకు తెలియచేసారు. ట్రాఫిక్ పోలీసు సంచార బృందం కంట్రోల్ రూమ్‌లోవుండి ట్రాఫిక్ ఉల్లంఘనలు ప్రమాదాలు జరిగినట్టు అందేసిలువులకు వారు జరుపుతుంది ట్రాఫిక్ విషయాల సలహాలకు ఉపయోగ పడుతున్న పోలీసు వ్యవస్థ నుండి ట్రాఫిక్ విధులు అమలు కార్యక్రమాన్ని చేపట్టినట్టు పోలీసు కమిషనర్ తెలిపారు రద్దీ సమయాలలో నగరంలోని ముఖ

జిల్లాల మధ్య బియ్యం రవాణా నిషేధానికి కలెక్టర్ల బాధ్యత లేదు

అసెంబ్లీలో మంత్రి బలరామిరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

జిల్లాల మధ్య బియ్యం రవాణాపై జిల్లా కలెక్టర్లు కొందరు ఆంక్షలు విధించడం, రాష్ట్రప్రభుత్వ సూచనపై తీసుకున్న చర్యమాత్రమే కాని వారు స్వతంత్రంగా గైకొన్న నిర్ణయం కాదని నేడు అసెంబ్లీలో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు.

న్యాయమైన ధరలపై బియ్యం కొనగోలులో వినియోగదారులు ఎదుర్కొంటున్న కొన్ని ఇబ్బందుల దృష్ట్యా రవాణాపై ఆంక్షలు విధించడం అవసరమైనదని మంత్రి చెప్పారు. ఈఆంక్షల ద్వారా ఆశించిన ఫలితం చేకూరినట్టు కలెక్టర్ల నివేదికల ద్వారా వ్యక్తమైనదని ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్నం జిల్లాలో బియ్యంకొరత గురించి శ్రీ వెన్నేటి విశ్వనాథం ప్రతిపాదించిన శాంతి అటెన్షన్ తీర్మానంపై మంత్రి ప్రకటన చేస్తూ, విశాఖపట్నం జిల్లాలో మిగులు నిల్వల కిందట 10 వేల టన్నుల బియ్యాన్ని నిల్వ చేయడానికి చర్యలు గైకొన్నారని తెలియచేసారు

ప్రతి వెలలో శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలనుండి ఏ వేల టన్నుల బియ్యాన్ని విశాఖపట్నం జిల్లాకు సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేసారని మంత్రి చెప్పారు జిల్లాలో బియ్యం సరఫరా పరిస్థితిపై కలెక్టర్‌తో ఎప్పటికప్పుడు తాము సంప్రతిస్తున్నామని ఆందోళన చెందవలసిన అవసరమేమీ లేదని కలెక్టర్ తెలియచేసారని మంత్రి పేర్కొన్నారు

అంతకు ముందు శ్రీ విశ్వనాథం మాట్లాడుతూ, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో జిల్లాలమధ్య బియ్యం రవాణాపై ఎట్టి ఆంక్షలు లేవని కేంద్ర ప్రభుత్వదిష్ఠగులు తమకు చెప్పారని పేర్కొంటూ కలెక్టర్లు విధించిన ఆంక్షలకు బాధ్యత ఎవరిదో ప్రభుత్వం స్పష్టీకరించాలని కోరారు.

విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి, ఎలమంచిలివంటి కొన్ని పట్టణాలలో బియ్యం కొరకు ప్రజలు పడుతున్న బాధలను ఆయన వివరించి ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వంతక్షణచర్యలు గైకొనాలని కోరారు.

రాష్ట్రపతితో యునెస్కో కమిషన్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (యు. ఎస్. ఐ)

యునెస్కో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా॥ మాల్కమ్ ఎస్ అదిశేషయ్య వాయకత్వం వహిస్తున్న యునెస్కో కమిషన్ సభ్యులు రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్, కేంద్రవిద్యామంత్రి శ్రీ యం సి చాగ్లా శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డా॥ ఎస్. భట్నాగర్ లను నేడు కలుసుకొన్నారు.

వాయిదా తీర్మానాల ప్రతిపాదనపై స్పీకర్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 3 ఎ.ఎన్.ఎస్

వాయిదా తీర్మానం ప్రతిపాదించదలచుకున్న ప్రతి సభ్యునికి తాను చెప్పదలచిన వివరాన్ని గురించి చెప్పడానికి అవకాశ మిస్తామని రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు మాటిచ్చారు. అయితే అది సమయంలో సభ్యులుకూడా వాయిదా తీర్మానాలు తెచ్చేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించాలని ఆయన హెచ్చరిక చేశారు

అసెంబ్లీ సమావేశంలో ఉన్నప్పుడు ప్రతి విషయం ముఖ్యమైందిగానే అత్యవసరమైందిగానే కనిపిస్తుందనీ అందుచేత తీర్మానాన్ని అనుమతించడమా లేదా అన్నది తన విచక్షణకు వదలడమే మంచిదని ఆయన అన్నారు.

నీటిపన్ను తీసుకొనే కొత్త సబ్ కౌంటర్లు

హైదరాబాద్, ఆగస్టు 2

ఇంతకుముందే పని ప్రారంభించిన ఈ కింది సబ్ కౌంటర్లలో నెలచివర తన కార్యాలయం పనిచేసే ఒక్క రోజుతప్ప మిగతా అన్ని దినాలయందు కార్యాలయం పని చేస్తూ బిల్లుల డబ్బు తీసుకొనబడుతుంది

చార్ మినార్ సబ్ కౌంటర్ మాల్ వాలా హౌస్ ఫీ రాజ్ బహదూర్ దివిజి చార్ మినార్, హైదరాబాదు ఉదయం 8-30 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు ఎ నారాయణ గూడా సబ్ కౌంటర్, నారాయణ గూడా రిజర్వాయర్, హైదరాబాదు ఉదయం 8-30గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు మింట్ కాంపౌండ్ సబ్ కౌంటర్ మింట్ కాంపౌండ్ సికింద్రాబాద్, హైదరాబాదు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు మరియు మధ్యాహ్నం 1-30 గంటల నుండి 2-30 గంటలవరకు ఎర్రగడ్డ మండల్ సబ్ కౌంటర్ ఛీఫ్ ఇంజనీయర్ కార్యాలయం భవనం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు పబ్లిక్ హెల్త్ కు చెందిది, ఎర్రగడ్డ మండల్, హైదరాబాదు, మధ్యాహ్నం 1-0 గంట నుండి 2-30 గంటవరకు

పైన తెలిపిన సమయాలలో ఆయా సబ్ కౌంటర్లయందు బాడకట్టాలు చెల్లించదలచిన వినియోగదారులు నీటి పన్నును చెల్లించవచ్చును.

నేటి భాగ్యరేఖ

గురువారం 5-8-1965

హైదరాబాద్-ఎ

406.4 మి (740 కంటే పై)

ఈ 6-30 సు ప్రభాత సం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 మా తెలుగువారికి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిగీతాలు) 7.30 పి. సంధ్యారాగము 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడవారి 8-30 విజయవాడ వారి 9-00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి

మ॥ 12-05 ప్రసారసమాప్తి 12-30 కార్మికులకార్యక్రమము 1-00 స్త్రీలకు 1-30 చిత్రసీమ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మాచన 2-10 ఉర్దూలో వార్తలు 2-20 వాతావరణ వార్త 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిందీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ వి కళాశాల 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వి వలె 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-45 సుబద్ధ సంగీత సభావత్ హుస్సేన్ ఖాన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 శాస్త్రీయ యాత్ర సంగీత రూపకం 10-00 సువ్వరి ఆలిఖాన్ ఖయాల్ 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

కడప

355.6 మి (1180 కంటే పై)

విశాఖపట్నం

322.6 మి (930 కంటే పై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కంటే పై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 8-30 హైదరాబాద్ ఎ వలె 4[illegible] ప్రసార సమాప్తి

(ప్రసారము 1 (తరువాయి) 8.0.12 మి (4990 కంటే పై) 8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ మాచన ప్రసార సమాప్తి

42.02 మి 7140 కంటే పై (హైదరాబాద్ మాత్రమే) మ॥ 11-45 హైదరాబాద్ ఎ వలె 12-05 ప్రసార సమాప్తి, 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 సి ఇందిరామణి 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 సి ఇందిరామణి 2-30 ప్రసార సమాప్తి.

60.12మి (4990 కంటే పై) సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో తప్పుచేయరు అధికారం చెలాయించే భార్య ప్రసంగం 7-40 విశాఖ సంగీతం 7-46 హైదరాబాద్ ఎ వలె 8-30 వి ఎస్. అనంతరావు: వీణ 8-55 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాద్ ఎ వలె 10-00 వి. ఎస్. అనంతరావు:వీణ 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ మాచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1మి (840 కంటే పై)

ఈ 6-30 సుర్యోదయం, ప్రసారవిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 మా తెలుగువారికి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం కథల కార్యక్రమము 7-30 చారివత్రి పిచ్చయ్యపేట వాదస్వరం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో 8-30 కె. సీతారామయ్య 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం 12-05 గోటు వాద్యం నిలయ విద్యాసుడు 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 చారివత్రి పిచ్చయ్యపేట వాదస్వరం 1-30 గానమధ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మాచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిందీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాదు నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 రాగం తానం పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-45 లలిత సంగీతం 9.00 ఆంగ్లములో వార్తలు 9-25 విశాఖపట్నం సంగీతం 9-30 చదివిన 10-00 సంగీత రూపకములు పాటలు 10-15 హరికథ భూషణం కృతులు 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మాచన ప్రసార సమాప్తి జనగణమన.

పశ్నలకు జవాబులు త్వరగా ఇప్పించాలని స్పీకర్ ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3

వివిధ ప్రభుత్వశాఖలకు సంబంధించిన కాదావు 708 ప్రశ్నలకు సమాధానాలు రావలసి ఉన్నాయని స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి శాసనసభలో నేడు చెప్పడిస్తూ ఈ సమావేశం ముగిసేలోగా జవాబులను పంపేటట్లు ఆదేశ మివ్వాలిందని ముఖ్యమంత్రిని కోరారు.

ప్రశ్నల వివరాలను, సమాధానాలను కోరడం వాటిని పరిశీలించుటకు పంపి ఎన్నిరోజులు అయిందో పేర్కొంటూ ఇది చాలా "శోచనీయమైన విషయం" అని స్పీకర్ అన్నారు.

ఇంక ఆలస్యం లేకుండా ఆయా శాఖల వారు జవాబులు త్వరలో అందజేసేటట్లు చూస్తామని ముఖ్యమంత్రి తెలియజేసారు

స్పీకర్ తెలిపిన ప్రకారం విద్యాశాఖలో 146 ప్రశ్నలకు పరిశ్రమశాఖలో 128 ప్రశ్నలకు జవాబులు రావలసి ఉన్నాయి అర్థికశాఖ నుంచి 8 ప్రశ్నలకు మాత్రమే జవాబులు రావలసి ఉన్నాయి. సంవత్సరంకంటె ఎక్కువ కాలం జవాబులు కొరకు ఎదురుచూచే ప్రశ్నలు 8వి ఉన్నాయి

వియత్నామ్‌పై సమితి వైఖరికి ఐసెన్‌హోవర్ అసంతృప్తి

మిహోన్యా, పిస్కాట్నిస్, ఆగస్టు 3 ఎ పి

దక్షిణ వియత్నామ్ సమస్యపట్ల ఐక్యరాజ్య సమితి వైఖరి తమకు అసంతృప్తి కలగించిందని అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

వియత్నామ్ పోరాటం మండి జయపడటానికి ప్రెసిడెంట్ జాన్సన్ చేస్తున్న ప్రయత్నాలను బలపరచాలని ఆయన అన్నారు.

వియత్నాంపోరాటంలో జాగిలాలు

వాషింగ్టన్ ఆగస్టు 3 (యు ఎస్.ఐ)

వియత్నాం పోరాటంలో అమెరికా సైన్యంలో భాగంగా జాగిలాల దళానికి అమెరికా జర్మనీ అల్సేషియన్ జాగిలాలను కొనడం ప్రారంభించినది ఇప్పటికి 40 జాగిలాలను కొని వియత్నామ్ పంపారు ఇంకా కొనాలని వెదుకుతున్నారు.

నవ్వువ్యాధి వల్ల గినీలో వేలాదిమంది స్త్రీల మరణం

పోర్ట్ మార్స్‌బీ. న్యూగినీ, 3 ఆగస్టు (రాయిటర్)

స్త్రీలకు మాత్రమే వచ్చే నవ్వువ్యాధి వల్ల గినీలో వేలాది మంది స్త్రీలు ఇదివరకు మరణించారు. ఈ వ్యాధికి వెంటనే చికిత్స కనిపెట్టకపోతే గినీ తూర్పుదీవులలో ఉన్న 8 వేల మంది స్త్రీలు బాలికలలో సగం మంది మరణించగలరని గినీ వైద్య పరిశోధనాశాఖ డైరక్టర్ పరీ మాక్ సేవ లార్నెట్ హెచ్చరించారు

ఈ వ్యాధి వచ్చిన స్త్రీలు నవ్వుఆపలేక విపరీతంగా నవ్వి అలసి నెలల నుండి యేడాదిలోగా మరణిస్తారు.

దీనికి వైద్యశాస్త్రంలో ఇంతవరకు పరిష్కారం దొరకలేదు.

కిరసనాయిల్ సరఫరాపరిస్థితి మెరుగైనట్టు మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 3

గత రెండు రోజులుగా నగరంలో కిరసనాయిల్ సరఫరా పరిస్థితి మెరుగు చెందిందనీ, ఈనెల 2వ తేదీనాడు నగరంలో 54 వ్యాగన్లు (ఒక్కొక్క వ్యాగన్‌లో 26 లీటర్లు ఉంటాయి) కిరసనాయిల్ నిల్వఉందని నేడు అసెంబ్లీలో ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ప్రకటించారు.

లోంకాయినుండి మరో 22 వ్యాగన్లలో కిరసనాయిల్ రవాణా చేశారని కూడా మంత్రి తెలియచేశారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మోహన్ రావు ప్రతిపాదించిన శాంతి అటెన్షన్ తీర్మానంపై మంత్రి ప్రకటనచేస్తూ కిరసనాయిల్ నిల్వపరిస్థితి మెరుగుదల చెందిన కారణంగా, దుకాణాలకు నిర్ణయించి కోటాను రెట్టింపుపెంచాలని ప్రభుత్వం ఉత్తరవులు జారీచేసిందని చెప్పారు

శీఘ్రగతిలో కిరసనాయిల్ రవాణాకు అవసరమైన ఏర్పాట్లు చూసే నిమిత్తం లోంకాయి మద్రాసు విశాఖపట్టణం వంటి సరఫరా కేంద్రాలకు అధికారులను పంపారని మద్రాసునుండి కిరసనాయిల్‌తో టెన్షల్ రైలు గుంటకల్‌కు బయలుదేరిందనీ అధికారులు దంతో ఆ ప్రాంతాలలో కిరసనాయిల్ కొరత తీరగలదని మంత్రి చెప్పారు

ప్రస్తుతం దర్శనమిస్తున్న కిరసనాయిల్ కొరతకు రవాణాసౌకర్యాలువత్తిడి కారణంగా లేకపోవడమే కారణమని చెబుతూ తగినన్ని రైలు వ్యాగన్లు లభించకపోవడం ముఖ్య కారణమని అన్నారు, ఇందువల్ల కిరసనాయిల్ రవాణాకొరకు వీలున్న సందర్భాలలో మోటార్ టాంకర్లను ఉపయోగిస్తున్నారని మంత్రి చెప్పారు.

కొన్ని రోజులలోగా కిరసనాయిల్ కొరత తొలగిపోగలదని ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు డీజెల్ ఆయిల్ సరఫరా పరిస్థితి మెరుగు చెందిందనీ ఇప్పుడు కొరత ఏమీలేదని మంత్రి చెప్పారు.

ఆస్ట్రేలియాకు రంగు జాతులవారి వలసపై నిషేధాలు రద్దు

సిడ్నీ ఆగస్టు, 3 (రాయిటర్)

శ్వేతజాతివారు తప్ప మరెవరూ ఆస్ట్రేలియాకు వలస రావాలనే నిషేధాన్ని ఆస్ట్రేలియా లేబర్ పార్టీ జాతీయ కౌన్సిల్ నేడు రద్దుచేసింది గత 57 సంవత్సరాలుగా ఆస్ట్రేలియా ఈ విధానాన్ని అనుసరిస్తున్నదని. ఆ విధానం ప్రకారం ఆసియా, తదితర దేశాలకు చెందిన రంగు జాతుల వారెవరూ ఆస్ట్రేలియాకు వలస రావడానికి అనుమతించేవారుకాదు ఇప్పుడు ఆ విధానాన్ని తొలగించారు.

దుకాణాల చట్టంపై సెలెక్టు కమిటీకి గడువు పొడిగింపు

హైదరాబాదు ఆగస్టు 3 (ఎ ఎస్.ఎస్)

1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ షాప్స్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్లు కమిటి నివేదికను వచ్చే నవంబర్ 30వ తేదీన అసెంబ్లీకి సమర్పించాలానికి అసెంబ్లీ స్పీకర్ జాయింట్ సెలక్ట్ కమిటీ చైర్మన్ కార్మిక మంత్రి శ్రీ బి వి గురుమూర్తికి వ్యవధి మంజూరుచేసారు.

అక్టోబర్ 26వ తేదీన అల్జీర్స్ సభ సన్నాహక సంఘ సమావేశం

రావల్పిండి, ఆగస్టు 3 (యు ఎస్ ఐ)

ద్వితీయ ఆసియాఫ్రికా మహాసభ కాలుకు విదేశాంగ మంత్రుల స్థాయి సన్నాహక సంఘసమావేశం అల్జీర్స్‌లో అక్టోబర్ 26వ తేదీ నాడు జరగగలదని అల్జీరియా విదేశాంగమంత్రి బౌతెఫ్లికా. పాక్ విదేశాంగ మంత్రికి వ్రాసిన ఒక లేఖలో తెలిపారు.

ఆర్మూరు కళాశాల కమిటీ ఏర్పాటు

హైదరాబాదు ఆగస్టు 3 (ఎస్ఎస్)

నిజామాబాదు జిల్లా ఆర్మూరులో గత వెల 26న కాలేజీ కమిటి ఏర్పాటైనది. ఆర్మూరుసమితి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ కె. శ్రీధర రెడ్డి అధ్యక్షతన జరిగిన కాలేజీ కమిటి సమావేశంలో కమిటిసభ్యులు కాలేజీ కొరకు ప్రజల నుండి విరాళాలు పోగుచేయడానికి రాఫిల్ నిర్వహించడానికి నిశ్చయించారు.

మహారాష్ట్రలో కార్మిక భీమాపథక విస్తరణ

పూనా, ఆగస్టు 3

రాష్ట్రకార్మిక భీమాపథకాన్ని యిసల 15వ తేదీనుండి పూనాపట్టణానికి విస్తరింపజేస్తారు. ఈ పథకానికి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఎ. వి. కెరియన్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ పథకంక్రింద పూనా పరిసర ప్రాంతాలలోని 818 ఫ్యాక్టరీలు, 84,600 కార్మికులు లాభపడటమేగాక కార్మికులకుటుంబములకు ఉచిత వైద్య సహాయం కూడలభిస్తుంది.

ఇప్పటికే యీపథకం మహారాష్ట్రలో 6 కేంద్రాలలో అమలులోవుంది. దీని వలన 3454 ఫ్యాక్టరీలలో పనిచేసే 8 లక్షల కార్మికులకు (వీరిలో 40,000 మంది స్త్రీలు) ప్రత్యేక సౌకర్యాలు లభిస్తాయి.

కొలంబియా మంత్రుల రాజీనామా

బొగోటా, కొలంబియా, ఆగస్టు 3

గిబాలెర్మో వాలెన్సియా అధ్యక్షతతల కొలంబియా మంత్రి వర్గంలో ఇద్దరు సభ్యులుతప్ప మిగతావారందరూ తమ మంత్రిపదవులకు రాజీనామా ఇచ్చినట్టు గతరాత్రి ప్రకటించారు.

యు. పి. అసెంబ్లీ నుండి ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, ఆగస్టు 3 (యు.ఎస్.ఐ)

ఉత్తరప్రదేశ్ ఉభయ శాసనసభల వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేటి తొలి రోజునే అసెంబ్లీ నుండి స్వతంత్ర పార్టీ తప్ప మిగతా ప్రతిపక్షాలన్నీ వాకౌట్ చేసాయి.

ప్రతిపక్షంవారు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి స్పీకరు అనుమతి నిరాకరించడంవల్ల ఈవాకౌట్ జరిగినది.

షంషీర్‌బాగ్ గుడిసెల సంఘ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 3

గత వెల 26 వ తేదీన ఇక్కడ షంషీర్ బాగ్ గుడిసెల సంఘం సర్వసభ్య సమావేశం జరిగినది.

ఐ యన్ టి యు.సి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి కార్యనిర్వాహక సంఘానికి చెందిన కార్పొరేషన్ సభ్యులు శ్రీ మతి సుశీలాదేవి, అ డ్వొకేట్ సరసింహయ్యగారి ప్రభృతులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

గుడిసెల సంఘం కార్యదర్శి శ్రీ పోచయ్య వందన సమర్పణతో సభ ముగిసినది

మంథెనలో అఖండ నామసంకీర్తనం

మంథెన ఆగస్టు 3

స్థానిక లక్ష్మీనారాయణ సామి ఆలయంలో పత్సంగ్ భజన మండలి ఆధ్వర్యంకింద జూలై 9 వ ప్రారంభమైన అఖండ నామ సంకీర్తనం నవంబర్ 6 వ తేదీ వరకు జరుగుతుంది. ప్రతి రోజు వందలాది భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొంటున్నారు

రైల్వేలైనుపై ఒక విద్యార్థి శవం

(ఆంధ్రభూమి విలేకరి)

కడప ఆగస్టు 3

ఇటీవల కడప, శివరామపురం రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే లైను పైన ప్రభుత్వ ఆర్ట్స్ సైన్సు కాలేజీలో చదువుతున్న ఒక విద్యార్థి శవం కనిపించింది.

పైన పేర్కొన్న విద్యార్థి రైల్వే లైను పెట్ట నడుస్తూండగా మద్రాస్ బొంబాయి ఎక్స్‌ప్రెస్ క్రింద పడి గాయాలవల్ల మరణించాడని ఆరోపించబడింది. కడప రైల్వే పోలీసులు దర్యాప్తుజరిపి ప్రమాదంవల్ల మరణించినట్లు నిర్ధారించారు.

కనీస వేతనాల నిర్ణయానికి చేనేత కాంగ్రెస్ అభ్యర్థన

చీరాల ఆగస్టు 3

దేశములో చేనేత పారిశ్రామికులకు గిట్టుబడున్న మజూరీల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించుటకై ఒక సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ గత వెల 26, 27వ తేదీలలో యిక్కడి శ్రీ రామేశ్వర సమాజ కార్యాలయంలో జరిగిన అఖిలభారత సమావేశమైన ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది

కేంద్రప్రభుత్వము సూచించిన విధంగా చేనేత పారిశ్రామికులకు కనీస వేతనాలు నిర్ణయించుటకు రాష్ట్ర స్థాయిలో ఒక సంఘాన్ని నియమించి పరిశీలనజరిపించుటకురాష్ట్ర ప్రభుత్వము వెంటనే చర్యలు గైకొనాలని అర్థిస్తూ తీర్మానించారు.

జూలై రెండవ వారములో కేంద్ర ప్రభుత్వమువద్దకు వెళ్లిన రాయబారము కొనసాగించిన కృషిని వివరిస్తూ చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య యిలా చెప్పారు:

కనీస వేతనాలు నిర్ణయించడానికి అధికారముకల్గియున్న రాష్ట్ర ప్రభుత్వములు చేనేత పారిశ్రామికులకు కనీస వేతనాలు నిర్ణయించుటకుతామే ప్రయత్నించగలమని అంగీకరించడముతో అఖిలభారత సాయిలో వేతన నిర్ణయక సంఘమును నియమించేఅవకాశం సన్నగిల్లినట్లుగా కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియ చేశారు. అయినప్పటికీ దేశము మొత్తములో చేనేత పారిశ్రామికులకు గిట్టుచున్న మజూరీల వివరాలను సేకరించుటకు ప్రభుత్వము పూనుకొనగలదనికూడ కేంద్ర కార్మికమంత్రి హామీ యిచ్చారని శ్రీ కోటయ్య చెప్పారు.

చేనేత కాంగ్రెస్ కార్యవర్గం యీ క్రింది తీర్మానాలను కూడ ఆమోదించింది:

మరమగ్గాల విచారణ కమిటి నిపాదనుల పరిశీలనను కేంద్ర మంత్రివర్గం వాయిదావేసినందుకు హర్షాన్ని వ్యక్తపరుస్తూ మరమగ్గాల ప్రవేశమునుకలుపు సలచేయాలని కోరుతూ తీర్మానించింది.

వినాశకర నూలు మిల్లులలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుకలిసి సమాజైవ పాటాదనములో నూటికి 51 వంతులు మాత్రమే సమకూర్చడం పాధ్యపడగదని ప్లానింగుకమిషన్ స్పష్టపరచింది.

ఇండియాకు సహాయం రెట్టింపు చేయాలని జాన్సన్‌కు బౌల్స్ సలహా

కరాచీ, ఆగస్టు 3 (యు.యస్.ఐ)

ఇండియా వాలు గవ ప్రణాళికకు సహాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రతిపాదనను బలపరుస్తూ అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఒక రహస్య మెమొరాండం సమర్పించారని జాన్ బ్రిక్లి విదేశీ వాషింగ్‌టన్ నుండి వ్రాశాడు.

ఎస్-105 అనే విమానాలను కూడా పెద్ద సంఖ్యలో ఇండియాకు అమ్మాలని సర్ బౌల్స్ సూచించారట.

రద్దయిన శ్రీ శాస్త్రి అమెరికా పర్యటన గురించి కూడా వారు చర్చించారు.

బ్రిటిష్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం 13 వోట్లతో ఓటమి

లండన్, ఆగస్టు 3 (రాయిటర్)

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంపై కన్సర్వేటివ్ పార్టీ తెచ్చిన అవిశ్వాసతీర్మానం నిన్న 308 వోట్లు వ్యతిరేకంగా 290 వోట్లు అనుకూలంగా రాగా 18 వోట్లు తేడాతో ఓడిపోయినది

అంతకు ముందు చర్చసమయంలో ప్రధాని విల్సన్, ప్రతిపక్ష నాయకుడు హీత్ ఒకరి వొకరు కేకలు వేసుకోవడం సభలో గలభా చెలరేగడం జరిగినది.

రాష్ట్రపతితో ప్రధాని శాస్త్రి సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 యు.ఎస్.ఐ

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాష్ట్రపతితో 40నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

యుగోస్లావియా అధ్యక్షునితో జరిపిన చర్చలగురించి ఆయన రాష్ట్రపతికి వివరించినట్టు తెలుస్తున్నది

ఆర్థిక మాంద్యం దృష్ట్యా అనుకొన్నదానికన్న తక్కువ పరుణం సేకరణ

ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్ ఆగస్టు 3

ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గైకొన్న చర్యల ఫలితంగా మార్కెట్‌లో డబ్బు అందుబాటు తగ్గిపోయినందుకే మొదట అనుకున్నట్టు 12 కోట్ల రూపాయలు కాకుండా కోట్ల రూపాయల రుణాన్ని మాత్రమే ప్రజలనుండి సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు ఆర్థిక మంత్రి శ్రీ కె. చెన్నారెడ్డి నేడు రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

ప్రభుత్వం ఐదున్నరకోట్ల రూపాయల రుణాన్ని సేకరించదలచినట్లు నేడు ప్రకటించినది 12 సంవత్సరాల తర్వాత అంటే 1977లో ఈ మొత్తం తిరిగి చెల్లించబడుతుంది

ఈ ఋణానికి రాష్ట్రప్రజలు వెయ్యి రూపాయిగా ఉంటాయి. ఈ ఋణంమీద సంవత్సరానికి 5 1/2 శాతం వడ్డీ ఇవ్వబడుతుంది. తిరిగి డబ్బు చెల్లించే వేళ ప్రజలలో ఋణదాతలకు సూటికి 50 పైసల చొప్పున డిస్కౌంటు ఇవ్వబడుతుంది. గత సంవత్సరం కన్నా యీ సంవత్సరం వడ్డీ రేటు ఎక్కువగా ఉంది ఈ రేటు ప్రజలకు ప్రోత్సాహ కరంగా ఉంటుందనీ ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి తోడ్పడుతుందని మంత్రి ఆశాభావం ప్రకటించారు.

గ్రామీణ ప్రాంతాల వారు, పట్టణ ప్రాంతాల వారు అందరూ యీ ఋణానికి అధిక మొత్తాలను ఇవ్వాలనీ, పూర్తి విశ్వాసంతో సహకరించాలనీ వారందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

నవ్‌జీవన్ మహిళా కళాశాల

(ఉస్మానియా విశ్వవిద్యాలయానకు అనుబంధించబడినది)

రామ్‌కోటి లింక్‌రోడ్ హైదరాబాద్—1

పి యు.సి. సైన్సు (బి.పి.సి) మరియు పి యు సి ఆర్ట్స్ తరగతులలో ప్రవేశం పొందగోరు విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేయండి.

వివరములకు మరియు దరఖాస్తు పత్రముల కొరకు కళాశాల కార్యాలయమందు సంప్రతించండి

సాగర్ లాల్ గుప్తా

కరస్పాండెంట్

(BAP)

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డ్రైనేజి డివిజన్

టెండరు నోటీసు

1. దిగువ పనికిగాను నిర్ణీత పత్రములలో సీలు చేయబడిన టెండర్లు 18-8-1965 వరకు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్లతో పాటుగా కమిషనర్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ పత్తర్ గట్టి బ్రాంచీనందు ఎర్నెస్టుమనీ డిపాజిట్ నిమిత్తమై చెల్లించి పొందిన చలానాను జతపరిచి పంపవలయును.

2. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు 11-8-1965 వరకు స్వీకరించబడును. టెండరు ఫారముల ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, పత్తర్ గట్టి బ్రాంచీనందు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర జమచేసి పొందిన చలానాను హాజరు పరచి 5-8-1965 నుండి 12-8-1965 వరకు దిగువ సంతకము చేసినవారి కార్యాలయం నుండి టెండరు పత్రములను పొందవచ్చును.

3. 'ఎ' 'బి' మరియు 'సి' తరగతికి చెందిన